Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699


# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU


ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 151 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

ఆదివారం, 21 - 12 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## గువాహటిలో అతిపెద్ద టెర్మినల్‌ని ప్రారంభించిన ప్రధాని మోదీ



**ఢిల్లీ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం గౌహతిలోని 'లోకప్రియ గోపీనాథ్ బార్డోలోయ్ అంతర్జాతీయ విమానాశ్రయం' కొత్త ఇంటిగ్రెటెడ్ టెర్మినల్ భవనాన్ని ప్రారంభించారు. ఈ టెర్మినల్ 'బాంబు ఆర్భి' అనే కాన్సెప్ట్‌తో రూపొందించారు. అంతే కాదు భారతదేశపు మొట్టమొదటి ప్రకృతి నేపథ్య విమానాశ్రయ టెర్మినల్. ఇది ఏడాదికి 1.3 కోట్ల మంది (13.1 మిలియన్లు) ప్రయాణికులకు సేవలంది స్తుంది. ఇది ఈశాన్య భారతంలోనే అతి పెద్ద విమానాశ్రయంగా రూపొందింది. 1.4 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం గౌహతిలోని 'లోకప్రియ గోపీనాథ్ బార్డోలోయ్ అంతర్జాతీయ విమానాశ్రయం' కొత్త ఇంటిగ్రెటెడ్ టెర్మినల్ భవ నాన్ని ప్రారంభించారు. ఈ టెర్మినల్ 'బాంబు ఆర్భి' అనే కాన్సె ప్ట్‌తో రూపొందించారు. అంతేకాదు భారతదేశపు మొట్టమొదటి ప్రకృతి నేపథ్య విమానాశ్రయ టెర్మినల్. ఇది ఏడాదికి 1.3 కోట్ల మంది (13.1 మిలియన్లు) ప్రయాణికులకు సేవలందిస్తుంది. ఇది ఈశాన్య భారతంలోనే అతి పెద్ద విమానా శ్రయంగా రూపొందింది. చదరపు మీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. కాంగ్రెస్ నాయకుడు గోపీనాథ్ బార్డోలోయ్‌కు అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం భారతరత్నను ప్రధానం చేసింది. లక్ష దేశీయ మొక్కలతో కూడిన 'స్కై ఫారెస్ట్' ప్రయాణికులను ఎంతగానో ఆకర్షిస్తుంది. డీజీయాత్ర సౌకర్యం, ఫుల్ – బాడీ స్కానర్లు, అత్యాధునిక సెక్యూరిటీ వ్యవస్థను ఇక్కడ ఏర్పాటు చేశారు. ఈ టెర్మినల్ ఆగ్నేయ ఆసియాకు గేట్ వేగా, ఈశాన్య భారత్‌కి ఏవియేషన్ హబ్‌గా ఉండలానే లక్ష్యంతో నిర్మించినట్లు తెలుస్తుంది.

## స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ముందుండి నడిపించేది వారే : చంద్రబాబు



**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** జిల్లాలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా తాళ్ళ పాలెంలో స్వచ్ఛాంధ్ర– స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం సమయంలో ప్రధాని తనకో బాధ్యతను అప్పగించినట్లు చెప్పారు. అన్ని రాష్ట్రాల సీఎం లతో సమగ్ర చర్చ జరిపి నిర్వహణ అప్పగించారన్నారు. ఏ కార్యక్రమం అయినా ప్రజల భాగస్వామ్యంతోనే విజయాలు సాధించగలమని చెప్పుకొచ్చారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ముందుండి నడిపించేది గ్రీన్ సోల్జర్లని.. వారికి అభివాదాలు తెలియజేశారు సీఎం. రీసైకిల్ ఎకనమి సృష్టించామని.. అందరి ఆరోగ్యం కోసం ఈ పని చేస్తున్నట్లు తెలిపారు. సాలిడ్ వేస్ట్ నుంచి కంపోస్ట్ యూరియాగా మారుస్తున్నారని దీనివల్ల రైతులకు దిగుబడి పెరుగుతోందన్నారు. పారిశుద్ధ్య కార్మి కులే నిజమైన సైనికులని చెప్పుకొచ్చారు. 2029 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా చేస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 86 మెట్రిక్ టన్నుల చెత్త ఉంచి పోయిందని..అక్టోబర్ 2 నాటికి ఆ చెత్త తొలగించామని తెలిపారు. ఫిబ్రవరి 15 నాటికి ప్రతీ ఇంటి నుంచి చెత్త కలెక్ట్ చేసే ప్రక్రియ 100 శాతం పూర్తి చేస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో కిచెన్ గార్డెన్స్‌కు రూ. 5 లక్షలు సాయం అందిస్తామన్నారు. వేస్ట్ ఎనర్జీ ప్లాంట్‌తో రోజు వెయ్యి టన్నుల చెత్త సేకరించి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారని చెప్పారు. అక్టోబర్ 2 తరవాత రాష్ట్రంలో సింగల్ యూస్ ప్లాస్టిక్ ఉండకూ డదన్నారు. ఏ ఆఫీస్‌కు వెళ్లకుండా మొబైల్ ద్వారానే సేవలు పొందే అవకాశం తెస్తున్నామని చెప్పారు. నాది ఉడుంపట్టు.. వదిలి పెట్టేది లేదని తేల్చి చెప్పారు. స్వచ్ఛాంధ్రలో అనకాపల్లి 13వ స్థానంలో ఉందన్న సీఎం.. ఇంకా మెరుగుపడాలని సూచించారు. అనకాపల్లి పరిశ్రమల హబ్‌గా ఉందన్నారు. మొదటి ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ 90 ఎకరాల్లో జిల్లాలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అరకు కాఫీ కోసం ఆనంద్ మహేంద్ర ట్వీట్ చేశారని అన్నారు. అనకాపల్లిలో ఆర్గానిక్ బెల్లం చేస్తే ప్రపంచానికి కూడా ఎగుమతి చేసేలా వెళ్ళాలని సూచించారు. రెండు నెలల్లో పోలవరం నీళ్లు అనకాపల్లికి వస్తాయన్నారు. గోదావరి నీళ్లు వంశధారకు అనుసంధానం చేస్తామని తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి పూర్వోదయ కింద కేంద్రాన్ని సహాయం కోరినట్లు చెప్పారు. ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూస్తోందన్నారు. త్వరలో అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్‌తో స్టీల్ సిటీ ఏర్పడుతుందని వెల్లడించారు. అల్యూమినియం సిటీ కూడా సిద్ధం చేస్తున్నామన్నారు. మెడికల్ కాలేజ్‌లకు పీపీపీ కింద ఇచ్చామన్న సీఎం.. గతంలో 104, 108లు ప్రైవేట్‌కే ఇచ్చారు కదా అని గుర్తు చేశారు. రుషికొండను గుండు కొట్టారని విమర్శించారు. రుషికొండకు రూ. 500 కోట్లు ఖర్చు చేశారని.. ఆ సొమ్ములతో మెడికల్ కాలేజ్ కట్టొచ్చున్నారు. వైసీపీ హయాంలో ఏజెన్సీని గంజాయి వనంగా మారిస్తే.. కూటమి ప్రభుత్వం వచ్చి కాఫీవనంగా మార్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## కాలికి కాలు, చెయ్యికి చెయ్యి అనేలా ట్రీట్ చేస్తే... వారంతా కకావికలమే : పవన్


**పెరవలి, (రాజధాని వార్తలు):** పెరవలిలో నిర్వహించిన సభలో వైసీపీపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిప్పులు చెరిగారు. వైసీపీ నాయకులు చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారంలో ఉండగా వైసీపీకి భయపడేదిలేని, పదేళ్లుగా పార్టీ పెట్టి కూడా వెనక్కు తగ్గానని జనసేన అధినేత చెప్పుకొచ్చారు. సీట్లు అమ్ముకున్నానని తనపై విమర్శలు గుప్పించారన్న పవన్.. ప్రజల కోసమే సీట్లు తగ్గించుకున్నానని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం పోరాడిన బూర్గుల రామకృష్ణారావు, పొట్టి శ్రీరాములే తనకు స్ఫూర్తి అని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 'విభజన వల్ల నష్టపోయాం.. ఇక నష్టపోకూడదనే మేమంతా ఏకమయ్యాం. ఎవరి ప్రాణ త్యాగంతో రాష్ట్రం ఏర్పడిందో వారిని స్మరించు కోవడం మన ధ్యేయం. త్యాగజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి దండ వేద్దామంటే ఎక్కడా విగ్రహం కనిపించలేదు. రాష్ట్రం కోసం త్యాగం చేసిన వ్యక్తిని నెల్లూరు జిల్లాకు పరిమితం చేశాం. ప్రధాని మంత్రికి ప్రపంచమంతా శత్రువుల్లా తయారయ్యారు. కొన్ని పరిణామాల వల్ల ఆయన నా సభలకూ రావడానికి ఇబ్బంది పడుతున్నారు. తెలుగు జాతి, తెలుగు ఆత్మగౌరవం అని మొదటిసారి మాట్లాడిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. డొక్కా సీతమ్మ కులం చూడలేదు. అమ్మా.. ఆకలి అంటే అన్నం పెట్టారు. చిన్న పిల్లలకు గుర్తుండిపోయేలా మధ్యాహ్న భోజన పథకానికి ఆమె పేరు పెట్టాం. రాష్ట్రానికి మంచి స్పందన జరగాలనే నేను తగ్గి, కూటమితో కలిశాను' అని పవన్ పేర్కొన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో వాటర్ గ్రిడ్ పథకం చేపట్టామని ఈ సందర్భంగా పవన్ అన్నారు. 'అక్వా కల్చర్ వలన భూగర్భ జలాలు కలుషితమయ్యాయంటే నవ్వాలో, ఏడవాలో తెలియడం లేదు. రూ.7,500 కోట్లతో స్వచ్ఛమైన తాగునీరు రాష్ట్రంలో అందరికీ అందించాలని



నిర్ణయించాం. మీరు అధికారంలో ఉన్నప్పుడు మీకు నేను భయపడలేదు. మీ దౌర్జన్యాలకు భయపడలేదు. అధికారంలోకి వస్తే చంపేస్తాం..అంటే ఏం మాట్లాడతాం. సిగ్గుందా అలాంటి మాటలు మాట్లాడడానికి మేము అధికారంలోకి వస్తే కాంట్రాక్టర్లను జైలులో వేస్తామంటున్నారు. అలాంటి వారికి పవన్ కళ్యాణ్ భయపడడు. వారి వెనుక రౌడీలు ఉంటారని అధికారులు భయపడుతున్నారు. అటువంటి రౌడీలకు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌లా.. కాలికి కాలు, చెయ్యికి చెయ్యి అనేలా ట్రీట్మెంట్ ఇస్తే..వారంతా కకావికలం అయిపోతారు. మేమంతా కూర్చుని ఒక నిర్ణయం తీసుకుంటే వారు ఏమైపోతారు? పద్ధతులు మార్చు కోండి. గీతలు దాటి మాట్లాడొద్దు. అలా మాట్లాడితే.. వారి చేతుల్లో గీతలు తీసేస్తాం. పాత పద్ధతిలోనే మేముంటామని వైసీపీ నేతలు అంటే.. నేను విసిగిపోయాను. అలాంటి వారి ప్రాణాలకు గ్యారంటీ లేదు. అడ్డగోలుగా వెళతామంటే.. రోమం రోమం తీసేసి కూర్చోబెడతాం. నాయకులు చేసే పాపాలకు ప్రజలు ఇబ్బందులు పడాలా? కులాల సమూహం అని కొట్టుకుంటున్నారే గానీ.. సమూహంగా మన దేశం కోసం మాట్లాడడం లేదు' అని జనసేన అధినేత పవన్ పేర్కొన్నారు.

## పొరపాట్లు జరిగితే సరిదిద్దుకుంటాం : మంత్రి నాదెండ్ల

**కృష్ణా జిల్లా, (రాజధాని వార్తలు):** జిల్లాలోని తోట్లవల్లూరు మండలంలో మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం పర్యటించారు. పామర్రు ఎమ్మెల్యే కుమార్ రాజాతో కలిసి తోట్లవల్లూరు గ్రామంలోని రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోత కోసి కుప్ప నూర్పుడి చేస్తున్న రైతులు.... కల్లాల్లో ధాన్యం ఆరబోసిన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రైతు సమస్యలను తెలుసు కునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని తెలిపారు. రైతుకు మేలు జరగాలని కూటమి ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకు వచ్చిందన్నారు. పొరపాట్లు జరిగితే సరిదిద్దుకుంటామని.. అవి పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 28 లక్షల 34 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని తెలిపారు. సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎప్పటికప్పుడు రైతాంగ సమస్యలు తెలుసు కొని వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. రికార్డు స్థాయిలో కృష్ణా జిల్లాలో మొట్టమొదటి సారి 11 ట్రైన్లు పెట్టి ధాన్యం ఇతర జిల్లాలకు తరలించారని తెలిపారు. జిల్లాలో మిల్లుల సామర్థ్యం తక్కువగా ఉండడంతో రాష్ట్రంలో 106 మిల్లుల నిర్వాహకులు కృష్ణా జిల్లాలో ధాన్యం కొనుగోలు చేసేలా వేసులుబాటు కల్పించామని చెప్పారు. భారీ ఎత్తున జరిగిన ధాన్యం సేకరణ కార్యక్రమాన్ని రైతాంగాన్ని వివరించాలని ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ధాన్యం రైతులు ప్రభుత్వానికి అమ్మితే కనీస మద్దతు ధర తప్పక అందుతుందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలులో రైతుకు సహాయంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని అన్నారు. 24 గంటల్లోపే విక్రయించిన ధాన్యం నగదును రైతు ఖాతాలో జమ చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.



## జీరాంజీ బిల్లుతో పేదలకు లాభం లేదు : రాఘవులు



**విజయవాడ, (రాజధాని వార్తలు):** కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జీరాంజీ బిల్లు వల్ల పేదలకు ఎటువంటి ఉపయోగమూ లేదని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై దేశ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. గతంలో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి కొత్తగా జీరాంజీ పథకాన్ని తీసుకొచ్చారని కేంద్ర ప్రభుత్వం తీరుపై విమర్శలు గుప్పించారు. దీనిలో కార్మికులకు గానీ, రాష్ట్రాలకు గానీ ఎటువంటి హక్కులూ లేవన్నారు. గతంలో కనీసం 100 రోజులు పని పేరుతో 50 రోజులన్నా కార్మికులకు ఉపాధి లభిం చేదని.. ఇప్పుడు కేంద్రం దయాదాక్షిణ్యాలపై ఉండేలా చేశారని విమర్శించారాయన. ఉపాధి హామీ పథకం వ్యవసాయ పనులకు ఆటంకమని చెబుతున్నారని.. అలాంటిదేమీ లేదని అనేక నివేదికలు, పరిశోధనలు బయటపెట్టాయని రాఘవులు తెలిపారు. గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికుల శ్రమను కార్పొరేట్లు దోచుకునేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందన్నారాయన. పథకంలో నిధుల వాటా గతంలో కేంద్రానికి 90 శాతం రాష్ట్రానికి 10 శాతం వాటా ఉండేదని.. కానీ, ఇప్పుడు 60:40 శాతంగా మార్చి, రాష్ట్రాలపై భారం మోపుతున్నారని కేంద్ర ప్రభుత్వం తీరును ఎండగట్టారాయన. ఆకలి చావులు, వలసలు నివారించేందుకు ఉపయోగపడిన ఈ చట్టాన్ని రద్దు చేయడం వల్ల మళ్లీ ఆకలిచావులు పెరిగే ప్రమాదం ఉందని రాఘవులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పథకానికి నిధుల కేటాయింపు డిమాండ్‌ను బట్టి కాకుండా.. రాజకీయ అవసరాలకు తగిన విధంగా కేటాయించేలా నిబంధనలు రూపొందించారని రాఘవులు విమర్శించారు. గతంలో కేంద్రం ముందుగానే నిధులు ఇచ్చేదని.. ఇప్పుడు పనిచేసిన తరువాత బిల్లు ఇచ్చేలా పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఉపాధి కల్పనలో ఆలస్యమయితే గతంలో కేంద్రమే పెనాల్టీ చెల్లించేదని.. ఇప్పుడు ఆ బాధ్యతను రాష్ట్రం మీదకు నెట్టేశారని వివరించారు. ఈ అంశంపై రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి మాట్లాడటం లేదని, ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ కూడా గట్టిగా ప్రశ్నించడం లేదని రాఘవులు విమర్శించారు. సెలక్టు కమి టీకి పంపించాలని చెప్పి వైసీపీ చేతులు ముడుచుకు కూర్చుందని.. ఈ రెండు పార్టీలు మోడీని చూసి భయపడుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఉన్న మూడు పార్టీలు మోడీతో అనుసరిస్తున్న తీరువల్ల రాష్ట్రానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని రాఘవులు ఆందోళన వ్యక్తం చేశారు.

## క్రిస్మస్, న్యూ ఇయర్‌కు రెండు ప్రత్యేక రైళ్లు

**(గుంతకల్లు, అనంతపురం, (రాజధాని వార్తలు):** క్రిస్మస్, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గుంతకల్లు మీదుగా రెండు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. అజ్మీర్–యల్హంక ప్రత్యేక రైలు (09601) ఈ నెల 20, 27, తేదీల్లో (శనివారాల్లో) రాత్రి 8–15 గంటలకు అజ్మీర్‌లో బయల్దేరి ఆదివారం అర్ధరాత్రి 12 గంటలకు యల్హంకకు చేరుకుంటుందన్నారు. బెంగళూరు–అజ్మీర్ ప్రత్యేక రైలు (09602) ఈ నెల 22, 29 తేదీల్లో (సోమవారాలలో) బెంగళూరులో రాత్రి 10 గంటలకు బయల్దేరి బుధవారం సాయంత్రం 5–05 గంటలకు అజ్మీర్‌కు చేరుకుంటుందన్నారు. ఈ రైలు యల్హంక, ధర్మవరం, తాడిపత్రి, గుంతకల్లు, వాడి, కలబురగి, షోలాపూర్, కురుద్వాడి, డౌండ్, పూనా, లోనావాలా, కల్యాణ్, వసాయ్ రోడ్డు, వాపి, వల్సాద్, సూరత్, వడోదర, రట్లాం, శ్యాంఘర్, భవానీ మండి, రాంగంజ్ మండి, కోట, సవాయి మధోపూర్, దుర్గాపూర, జైపూర్, క్రిష్ణఘర్ స్టేషన్ల మీదుగా వెళ్తుందన్నారు.



# పచ్చని భూగోళం కోసం గ్రీన్ క్లైమేట్ టీం కృషి





## - పచ్చదనం కోసం 10 లక్షల సీడ్ బాల్స్
## - 30 వేల మందికి 30 లక్షల నారు మొక్కలు పంపిణీ
## - 2025లో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఓ నిర్వహించిన సేవలు

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** పచ్చని భూగోళం కోసం హరిత శీతోష్ణస్థితి బృందం కృషి చేస్తోంది. 2025 లో పచ్చదనం కోసం గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం నేతృత్వంలో చేసిన కృషి అనిర్వచనీయం. విభిన్న రకాల జీవుల కోసం ఆహారాన్ని అందించేందుకు, పక్షులు గూ ళ్ళు పెట్టుకునేందుకు, ఔషధ గుణాలు కలిగిన మొక్కలకు చెందిన విత్తనాలు, చిరుధాన్యాలు, విభిన్న రకాల వరి విత్తనాలు, కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు జాతి విత్తనాలతో చేసిన 10 లక్షల సీడ్ బాల్స్ విభిన్న విద్యాసంస్థల్లో విద్యార్థులతో తయారు చేయించడం జరిగింది. ఆ విత్తన బంతులు విద్యార్థులతో విభిన్న ప్రాంతాలలో కొండల మీద, సముద్ర తీరంలో చల్లించటం జరిగింది. జివిఎంసి, మిషన్ గ్రీన్ భీమిలితో కలిసి గో ఆధారిత ప్రకృతి రైతులు సంఘం అందజేసిన 300 కిలోల అడవి జాతి విత్తనాలు, గ్రీన్ క్లైమేట్ టీం సేకరించిన 80 కిలోల విత్తనాలు డ్రోన్‌తో భీమిలి కొండల మీద చల్లడం జరిగింది. వివిఎంఆర్డివి, సిఫాతో కలిసి కైలాసగిరి మీద 25 వేల సీడ్ బాల్స్ చల్లడం జరిగింది. విద్యా సంస్థలలో పూలు, పండ్లు, ఔషధ గుణాలు కలిగిన మొక్కలు నాటించింది గ్రీన్ క్లైమేట్ టీం. 60 వేల పండ్ల జాతి మొక్కలు ఈ ఏడాది నాటించడం జరిగింది. ప్రధానంగా విశాఖపట్నం పోర్టు ట్రస్టు, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, విభిన్న వ్యక్తులు అందజేసిన పండ్ల జాతి మొక్కలు, 5 వేల ఔషధ గుణాలు కలిగిన మొక్కలు, రైతులు, ఆదివాసీలు, ఆదిమ ఆదివాసీల పొలాల్లోనూ, కొండలమీద నాటించింది. విద్యా సంస్థలలో పూలు, పండ్లు, ఔషధ గుణాలు కలిగిన మొక్కలు నాటించింది. హరిత యోగాలో భాగంగా ఎపి పిసిబి సహకారం తో వెయ్యి పండ్ల జాతి, ఔషధ మొక్కలు నాటడం జరిగింది. పండుగల ఆధారంగా చెట్లు నాటించడం అనే ఆచారాన్ని తిరిగి అమలు చేయడం కోసం గ్రీన్ క్లైమేట్ టీం చాలా కాలంగా కృషి చేస్తోంది. అందులో భాగంగా ఈ ఏడాది విజయదశమికి వెయ్యి జమ్మి చెట్టు మొకలు నాటించడం జరిగింది. కార్తీక మాసం లో ఉసిరి, మారేడు చెట్ల మొక్కలు పెంచే వారికి ఇచ్చి నాటించింది. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ తో కలిసి 30 లక్షల మేర తెలుపు, నలుపు, ఆకుపచ్చ వంగ, టమాటా, పచ్చిమిర్చి, బంతి దేశీయ నారు మొక్కలు ఇంటి వద్ద, ఇంటి మీద పంటలు పండించే 30 వేల మంది మిద్దె తోటల పెంపకం దారులకు పంపిణీ చేశారు. 80 రకాల కూరగాయలు, ఆకుకూరల విత్తనాలు పంపిణీ చేసింది. వందల ఏళ్ల నాటి వృక్షాలను కాపాడుకుందాం అని నినదిస్తూ రాఖీ పౌర్ణమికి ముందుగా నెల రోజుల పాటు దేశీయ విత్తనాలతో విద్యార్థులు, విద్యాసంస్థలు, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ఎస్ ఆర్ యు జి వి ఎం సి తో కలిసి 100 వృక్షాలకు పెద్ద పెద్ద రాఖీలు కట్టించడం జరిగింది. అలాగే అనేక సంస్థలు, విభిన్న మహిళా సంఘాలతో వపర్యావరణ హితంగా దేశీయ విత్తనాలతో నక్షత్రం ఆధారంగా ఉచితంగా రాఖీలు తయారు చేయడం సంస్థ నిర్వహించింది.

జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యా వరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గుంటూరు జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో ఎగ్జిబిషన్ నిర్వహించి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుతో అభినందనలు పొందిన సంస్థ గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ. మిద్దె తోటల పెంపకందారులతో విశాఖపట్నం మహా నగరంలో ఏరువాక పున్నమి నిర్వహించింది.

# నగరంలో ఆపరేషన్స్ లంగ్స్ 2.0 లో ఆక్రమణల తొలగింపుల కొనసాగింపు

## - జీవీఎంసీ పరిధిలో గురువారం, శుక్రవారం 544 ఆక్రమణల తొలగింపు - జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్ రావు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో అన్ని జోన్లలో ఆపరేషన్ లంగ్స్ 2.0 లో భాగంగా గత రెండు రోజులు అనగా డిసెంబర్ 18, 19 (గురువారం, శుక్రవారం) కలిపి 544 ఆక్రమణలను తొల గించడం జరిగిందని జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ. ప్రభాకర్ రావు శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. మహా విశాఖ నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు నగర పరిధిలో ప్రజలు సురక్షితంగా ఫుట్ పాతులపై నడక సాగించేం దుకు, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో లో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు ఆధారంగా రోడ్లు, జంక్షన్ల వద్ద వాహనాల రాకపోకలకు అడ్డంకులు లేకుండా సురక్షిత రవాణా కోసమై జీవీఎంసీ ఆపరేషన్ లంగ్స్ 2.0లో భాగంగా అన్ని జోన్లలో రోడ్లపై జంక్షన్లలో ఆక్రమణలు తొలగించడం జరుగుతుందని చీఫ్ సిటీ ప్లానర్ తెలిపారు. తొలగించిన ఆక్రమణలను ఈ క్రింద పొందుపరచడమైనది. 1వ జోన్ పరిధిలో తిమ్మాపురం నుండి భీమిలి వరకు, క్లాక్ టవర్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు 19 ఆక్రమణలు, 2వ జోన్ పరిధిలో మారికవలస నుండి కొమ్మాది వరకు కార్ షెడ్ నుండి పీఎం పాలెం వరకు 59 ఆక్రమణలు, 3వ జోన్ పరిధిలో వెంకోజి పాలెం హైవే నుండి ఇసుకతోట హైవే వరకు, కృష్ణా కాలేజీ రోడ్డు నుండి హెచ్ బి కాలనీ రోడ్డు వరకు, వెంకోజి పాలెం హైవే నుండి ఏ.ఎస్. ఆర్ విగ్రహం వరకు, పార్కు హోటల్ నుండి వి ఎం ఆర్ డి ఏ పార్కు వరకు 90 ఆక్రమణలు, 4వ జోన్ పరిధిలో జగదాంబ జంక్షన్ నుండి వెంకటేశ్వర థియేటర్ వరకు, లీల మహల్ జంక్షన్ నుంచి నీలమ్మ వేపచెట్టు వరకు, గ్రీన్ పార్క్ రోడ్డు నుండి నౌరోజీ రోడ్డు వరకు, చాకలిపేట జాకీ షోరూం పక్కనుండి చాకలిపేట రోడ్డు వరకు ఆక్రమణలు 52 ఆక్రమణలు. 5వ జోన్ పరిధిలో దొండపర్తి రాజమండ్రి సిల్క్ జంక్షన్ నుండి మహారాణి పార్లర్ వరకు, జనతా కాలనీ మెయిన్ రోడ్డు నుండి మార్కెట్ రోడ్డు వరకు 70 ఆక్రమణలు, 6వ జోన్ పరిధిలో బీసీ రోడ్డు జంక్షన్ నుండి గంగవరం పోర్టు రోడ్డు వరకు, అగనంపూడి శివాలయం నుండి మినీ జగదాంబ జంక్షన్ వరకు, పెదగంట్యాడ జంక్షన్ నుండి న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ వరకు, సమతా నగర్ జంక్షన్ నుండి పెదగంట్యాడ ఫైర్ స్టేషన్ వరకు 240 ఆక్రమ ణలు, 7వ జోన్ పరిధిలో జివిఎంటి రోడ్డు నుండి గాంధీ బొమ్మ జంక్షన్ వరకు 14 ఆక్రమణలతో కలిపి మొత్తం 544 ఆక్రమణ లను తొలగించడం జరిగిందని ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి తెలియజేశారు.

# విశ్వవిద్యాలయంలో నూతన జెన్ జెడ్ తపాలా కార్యాలయం ఏర్పాటు





**అమరావతి, (రాజధాని వార్తలు):** విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో ది. 20 డిసెంబర్ 2025 నాడు నూతన జెన్ జెడ్ తపాలా కార్యాలయం భారత తపాలా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మూడవది. దీనిని కేంద్ర సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ (గ్రామీణాభివృద్ధి మరియు సమాచార శాఖ సహాయ మంత్రి) ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ భారతదేశ అతిపెద్ద సంస్థల్లో తపాలా శాఖ కూడా ఒకటని. వారు అందిస్తున్న సేవలు మరువలేవని తెలియచేసారు. యువతను ఆకర్షించేలా ఇటువంటి జెన్ జెడ్ తపాలా కార్యాలయాలను దేశమంతటా పైలట్ ప్రాజెక్ట్ క్రింద 50 నుండి 60 వరకు ఏర్పాటుచేస్తే మన రాష్ట్రంలో మూడు ఉన్నాయని అందులో ఒకటి మన విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేయటం చాలా సంతోషంగా ఉందని తెలియచేసారు. విద్యార్థులు అందరు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని తెలియచేసారు. ఈ సందర్భంగా విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో తపాలా శాఖ ఈ-కామర్స్‌పై నిర్వహించిన హ్యాకతాన్‌లో విజేతలుగా నిలిచిన




విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి తమీమ్ అన్సారీయా (గుంటూరు జిల్లా కలెక్టర్), బి.పి. శ్రీదేవి (చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్, ఆంధ్ర ప్రదేశ్), డా. వెన్నం ఉపేందర్ (పోస్ట్ మాస్టర్ జనరల్, విజయవాడ), డా.పి. అరుల్మో శివర్మన్ (వైస్ ఛాన్సలర్ I/C, విఐటి-ఏపి విశ్వవిద్యాలయం), డా.జగదీష్ చంద్ర ముదిగంటి (రిజిస్ట్రార్, విఐటి-ఏపి విశ్వవిద్యాలయం), పోస్ట్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ద్రోణంరాజుకి కాంగ్రెస్ శ్రేణులు నివాళి






**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ఉత్తరాంధ్ర సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాజీ ఎంపీ ద్రోణంరాజు సత్యనారాయణ 93వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ విశాఖ తూర్పు నియో జకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి ఆధ్వర్యంలో జరిగాయి. సిరిపు రం జంక్షన్‌లో ఉన్న ద్రోణంరాజు సత్యనారాయణ విగ్రహానికి ఆమె పూలమాల వేసి, మూడు రంగుల కండువా కప్పి నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్తరాంధ్ర రాజకీయాలలో స్వర్గీయ ద్రోణంరాజు చెరగని ముద్ర వేశారని, వుడా చైర్మన్‌గా, ఎంపీగా అద్భుతమైన పాలన అందించారని, ఎంవీపీలాంటి కాలనీ ఆయన హయాంలోనే రూపొందిందని, కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నపుడు పార్టీకి వెన్నుదన్నుగా నిలబడి, కార్యకర్తలకు అండగా ఉండి పార్టీని అధికారంలోకి తీసుకు రావడంలో ఆయన పాత్ర కీలకం, మాజీ ప్రధాని ఇందిరా గాంధీకి చాలా ఇష్టమైన నాయకుడని ప్రియాంక తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు కాండవ గాయత్రి, దక్షిణ నియోజకవర్గ ఇంచార్జ్ కే వి సూర్యనారాయణ, డా.విజయ్ చంద్రా, వార్డు అధ్యక్షులు వేమూరి సురేష్, భోగవరపు శ్రీనివాస్, ఈగల మోహన్ సాయి, సీనియర్ నాయకులు కస్తూరి వెంకట రావు, సోడాదశి సుధాకర్, ముక్క రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ కోస్ట్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ జోనల్ కార్యవర్గం ఎన్నిక

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** రైల్వే ఆడిటోరి యంలో నిర్వహించిన సౌత్ కోస్ట్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ 114వ జనరల్ కౌన్సిల్ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో సంఘం జోనల్ కార్యవర్గాన్ని జాతీయ ప్రధాన కార్యదర్శి డా. మర్రి రాఘవయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా జోనల్ ప్రెసి డెంట్‌గా టీ.వి.చంద్ర మౌళీశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్‌గా ఆకుల రాఘవేంద్రరావుని ఎన్నుకున్నారు. జనరల్ సెక్రటరీగా మర్రి రాఘవయ్య, యడ్ల నాగేంద్రలను నియమించారు. అలాగే అసిస్టెంట్ జనరల్ సెక్రటరీలుగా ఎ. రాధిక సుప్రియా, నాగేశ్వరరావు, సురేష్ బాబులను ఎంపిక చేశారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు రైల్వే ఉద్యోగుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం



నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో సంఘానికి చెందిన పలువురు నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్లేట్లెట్స్‌ను దానం చేసిన భయ్యా ప్రసాద్

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి, శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యుడు మరియు రక్త నిధి కేంద్రం కోఆర్డినేటర్ అయినటువంటి బయ్యా ప్రసాద్ అత్యవసరమైన పేషెంట్‌కు (నారాయణ హాస్పిటల్) సింగల్ బ్లడ్ డోనార్ ఆఫరెసిస్‌ను ఛైర్మన్ వాకాటి విజయ కుమార్ రెడ్డి, వైస్ ఛైర్మన్ చమర్తి జనార్ధన్ రాజు సమక్షంలో ప్లేట్లెట్స్‌ను దానం చేయడం జరిగింది. ఈ సంధరరేగా బయ్యా ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 16000 కు పైగా రక్త దాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేస్తున్నారు. సహజంగా వాతావరణం మారినప్పుడల్లా ప్రజల ఆరోగ్యంపై ఎక్కువ ప్రభావం చూపుతుందని, వైరల్ ఫీవర్స్ వలన రక్తకొరత, ప్రతి ఒక్కరు తమ మిత్రులను, బంధువులను రక్తదానం మీద అవగాహన కలిగించి వారిని రక్తదాతలుగా చేసి



సమాజానికి మంచి జరిగే కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ కమిటీ సభ్యుడు దాసరి రాజేంద్ర ప్రసాద్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యశోవర్ధన్, బ్లడ్ సెంటర్ మోటివేటర్స్ మధుసూదనరావు, భాస్కర్ రావు, సాయిరాం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులపై దౌర్జన్యం ఖండిస్తున్నాం

## - వైఎస్ఆర్‌సిపి మహిళా జోనల్ అధ్యక్షురాలు మెయిళ్ళ గౌరీ




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మున్సిపల్ కార్మికులు వాళ్లకి రావలసిన హక్కుల కోసం 40 రోజులుగా నిరసన వ్యక్తం చేస్తుంటే కనీసం చీమకుట్టినట్టైనా స్పందన లేదన్నారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన చేస్తుంటే పోలీసులు ఆడవారిని కూడా చూడకుండా, మహిళా పోలీసులు లేకుండా ఎక్కడపడితే అక్కడ చేతులు వేసి వాహనాల్లో ఎక్కించడం దారుణమన్నారు. ఈ రాష్ట్రంలో మహిళలకు హక్కులే లేవన్నట్లు పోలీసులు వ్యవహరించడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఎక్కడ చూసినా మహిళలలు, చిన్నారులపై దౌర్జన్యాలు లైంగిక వేధింపులు చేస్తుంటే పోలీసులు చేతకానితనంగా వ్యవహరిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు పెరిగిపోయాయన్నారు. మున్సిపల్ కార్మికులు చేస్తున్న సేవలు గుర్తించకపోయిన పర్లేదు గాని ఆ గౌరవ పరచటం అన్యాయం అన్నారు. ఈ విషయాన్ని మహిళ కమీషన్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. మహిళలకు ఎలాంటి ఇబ్బంది కలిగిన వైఎస్ఆర్సిపి మహిళా విభాగం అండగా ఉంటుందన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి, జిల్లా వైసీపీ అంగన్వాడి వింగ్ అధ్యక్షురాలు లావణ్య పాల్గొన్నారు.

# బాధితునికి రూ.25 వేలు ఆర్థిక సాయం అందించిన వైస్సార్సీపీ నాయకులు కుంచే రమణారావు

## - ఆపదలో ఉన్న బాధితులకు చేయూత



**డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం, (రాజధాని వార్తలు):** అమలాపురం రూరల్ మండలం పాలగుమ్మి పంచాయతీ, ఖమ్మంపాడుకు చెందిన కా్రటు చిన్న రాంబాబు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్‌కు శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. బాధితుడు చిన్న రాంబాబు ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్న అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ వైసిపి సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు గురువారం చిన్న రాంబాబుకి వైద్యం నిమిత్తం అతని భార్య దుర్గా ప్రమీలకు రూ. 25 వేలు ఆర్థిక సహాయాన్ని అందచేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆరోగ్యం పూర్తిగా మెరుగయ్యేవరకు నెలకు రూ. 10 వేలు చొప్పున అందిస్తానని రమణారావు బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సాయం అందించిన రమణా రావుకు చిన్న రాంబాబు అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సభ్యులు కా్రటు వసంత కుమార్ వైస్ ప్రెసిడెంట్, కా్రటు తాతాజీ, కా్రటు మధు,కొరుపోతు బాబులు, బండి సతీష్, కా్రటు కోటేశ్వరరావు, వైసిపి నాయకులు భీమనపల్లి సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్ సర్పంచ్, మాజీ సర్పంచ్ నక్కా సంపత్ కుమార్, సరెళ్ళ రామకృష్ణ, నేరేడుమిల్లి శ్రీనివాసరావు, పందిరి సుబ్బరాజు, నేలపూడి సుగంధ కుమార్, ఉపేందర్ రెడ్డి, గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే బిల్లును ఉపసంహరించుకోవాలి





**గజపతినగరం, (రాజధాని వార్తలు):** ఉపాధి హామీ పథకం చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని, అందుకు గాను పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని సి.పి.ఎం ఆధ్వర్యంలో శుక్రవారం గజపతినగరం లోని పలు ప్రాంతాల్లో ఉపాధి కూలీలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. సిపిఎం పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు మండలం లోని గజపతినగరం, బంగారం పేట, గుడివాడ గ్రామంలలో అంబేద్కర్, గాంధీ విగ్రహాల వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు జి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూలీలకు ఆసరాగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసే కుట్రలకు కంకణం కట్టుకుందన్నారు. అందులో భాగం గానే దశలు వారీగా ఉపాధి చట్టానికి తూట్లు పొడుస్తున్నదన్నారు. పార్లమెంట్లో బిల్లును ప్రవేశపెట్టి వెంటనే ఆమోదించడం జరిగిందన్నారు. వంద రోజుల పని హక్కును తీసేసింది అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ పేరును తీసేసి అగౌర పరిచిందన్నారు. ఈ కార్యక్రమంలో టీ. కనకరాజు, కోటి, మహంకాళి, టి. రాము తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడికి ఘన స్వాగతం







**విజయనగరం, (రాజధాని వార్తలు):** భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడికి జిల్లాలో ఘన స్వాగతం లభించింది. అటల్ మోడీ సుపరిపాలన యాత్రలో భాగంగా పట్టణంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌వద్ద ఏర్పాటు చేసిన సభలో పాల్గొనడానికి ఆయన శుక్రవారం జిల్లాకు విచ్చేశారు. ఆయనకు జిల్లా యంత్రాంగం తరపున జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్, ఆర్.డి.ఓ డి.కీర్తి పుష్పగుచ్ఛాలను అందజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్యవిద్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు పుష్పగుచ్ఛాలను అందజేసి స్వాగతం పలికారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారతా సంబంధాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్‌తో పాటు పలువురు ఎంఎల్ఏలు, ఎంఎల్సిలు, ఇతర ప్రజాప్రతినిధులు, ఛైర్మన్లు, వివిధ పార్టీల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని అతిధులకు పుష్పగుచ్ఛాలను అందజేశారు.

# ఇంధన పొదుపుపై డ్రాయింగ్, వ్యాచరచన పోటీలు



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా గజపతినగరం ట్రాన్స్కో అధికారులు శుక్రవారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్, వ్యాచరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రభుత్వ బాలుర, బాలికల హైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఏ.డి.ఇ జి.శివకుమార్, ఎం.ఈ.ఓ ఎస్.విమలమ్మ, ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. రమేష్ కుమార్ ఈ పోటీలను పర్యవేక్షించారు. జిల్లాలో ఎంపిక కమిటీ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు విద్యార్థులను ఎంపిక చేసి బహుమతులు అందజేస్తారని ట్రాన్స్కో ఏ.డి.ఈ జి.శివకుమార్ తెలిపారు.

# డిశంబరు 21న (ఆదివారం) జరిగే పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయండి

**- పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రచార పోస్టరు విడుదల - ప్రతిసారి రెండు చుక్కలు, పోలియోపై నిరంతరంగా విజయం - జిల్లా వ్యాప్తంగా 0-5 సంవత్సరాల 1,99,386 మంది చిన్నారులు లక్ష్యం - జిల్లాలో మొత్తం బూతుల సంఖ్య 1180 ఏర్పాటు - మైదాల, పట్టణ, గిరిజన ప్రాంతాలలో మొత్తం 2360 బృందాలు ఏర్పాటు - ఓ.పి.వి. వాక్సిన్ డోసులు 2,45,667 సిద్ధం**

**- పాత్రికేయుల సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.జీవినరాణి**






**విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లా వ్యాప్తంగా డిశంబరు 21న (ఆదివారం) జరిగే పల్స్ పోలియో కార్యక్రమం విజయవం తం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.జీవినరాణి శుక్రవారం పాత్రికేయుల సమావేశంలో కోరారు. పల్స్ పోలీయా కార్యక్రమంపై ప్రచార పోస్టరును ఆమె విడుదల చేసారు. ముందుగా ఆమె పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య అదికారి కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 0–5 ఏళ్లలోపు పిల్లలందరికీ తప్పని సరిగా పోలియో చుక్కలను వేయించాలని, ప్రతిసారి రెండు చుక్కలు, పోలియోపై నిరంతరంగా విజయం సాధించవచ్చన్నారు. భారత దేశం పోలీయోరహిత దేశమని కాని కొన్ని దేశాల్లో పోలీయా ఇప్పటికీ ఉందని కావున తల్లిదండ్రులు తమ పిల్లలకు రక్షణ కల్పించడంలో ఎలాంటి తప్పులు చేయవద్దని, పిల్లలకు మోతాదును ప్రతిసారి పోలీయో చుక్కలు వేయించాలని కోరారు. 2014 లో ప్రపంచ ఆరోగ్య సంస్థ పోలీయ నివారణ దినోత్సవం నిర్వహించి కొనసాగిస్తుందని తెలిపారు. 1999 లో చివరిసారిగా జిల్లాలో రెండు పోలియో కేసులు నమెదయ్యాయని 1వ కేసు కర్లాం, 2వ కేసు ముంజేరు (పొలిపల్లి)లో నమోదు అయ్యాయని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంనకు ఓ.పి.వి. వాక్సిన్ డోసులు 2,45,667 సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతానికి 1180 బూతులు, 2360 బృందాలు, 129 మంది సూపరువైజర్లను, 66 మొబైల్ టీములను, 21 ట్రాన్సిట్ టీములను, 56 కోల్డ్ చైన్ టీములను ఏర్పాటు చేసామని ఆవె తెలిపారు. జిల్లాలో మైదాన ప్రాంతంలో 0–5 సంవత్సరాల 1,62,293 చిన్నారులకు 972 బూతులు ఏర్పాటు చేసి, 1944 బృందాలు ఏర్పాటు చేసామని, పట్టణ ప్రాంతంలో 0–5 సంవత్సరాల 1,07,612 చిన్నారులకు 179 బూతులు ఏర్పాటు చేసి, 358 బృందాలు ఏర్పాటు చేసామని, అలాగే గిరిజన ప్రాంతాంలో 0–5 సంవత్సరాల 10,810 చిన్నారులకు 29 బూతులు ఏర్పాటు చేసి, 58 బృందాలు ఏర్పాటు చేసామని చెప్పారు. చేరుకోలేని ప్రాంతములు అనగా మురికివాడలు, సంచార తెగలు, ఇటుక బడ్డీలు, కట్టు పనివారు, ఇతర, చేరుకోలేని ప్రాంతాలలో కూడా పల్స్ పోలియో కార్యక్రమంనకు అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. ఈ పాత్రికేయుల సమావేశంలో జిల్లా ఇమ్యునైజేషను అధికారి డా.అచ్చుతకుమారి, అదనపు డి ఎం అండ్ హెచ్ఓ డా.కె.రవి, డిఇ ఎంఒ వి.చినతల్లి, డి పిహెచ్ ఎన్ఒ జి.వి.సావిత్రి,, పి.ఒ. ఎన్.సి.డి. డా.బి.వి.వి.సుబ్రమణ్యం, ఎస్.ఒ. గిరి గణేశ్, డిప్యూటి హెచ్.ఇ.ఒ ఎన్. అనిల్, సహాయ పౌరసంబంధాల అధికారి సిహెచ్.ప్రభుదాస్, సి.సి.సిహెచ్. చంద్రశేఖర్ రాజు, వివిధ పత్రికల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడిరా పాత్రికేయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కరప పోలీస్ స్టేషన్‌లో "లా" విద్యార్థులకు చట్టాలపై అవగాహన





**కరప, (రాజధాని వార్తలు):** కరప పోలీస్ స్టేషన్‌లో వివిధ చట్టాలపై తూరంగి లా కాలేజీలో ఎల్ఎల్బీ కోర్సు అభ్యసిస్తున్న 14 మంది విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యా విధానంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై తోట సునీత, ఏఎస్ఐ సూరిబాబు విద్యార్థులకు సమాజంలో జరుగుతున్న ఘటనలు, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర, నేరాల నిరోధం, వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసే విధానం వంటి అంశాలపై వివరించారు. దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు వంటి సంఘటనలకు సంబంధించిన చట్టాలు, వాటిపై తీసుకునే చర్యలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ప్రాయోజికంగా పోలీస్ స్టేషన్ విధానాలపై 10 రోజులు అవగాహన కలిగిస్తున్నట్లు తెలిపారు. కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ బి.సంగీత విద్యార్థులను కరప పోలీస్ స్టేషన్ సందర్శనకు పంపినట్లు పేర్కొన్నారు.

# ముస్లిం మహిళలకు బీహార్ సీఎం బహిరంగ క్షమాపణ చెప్పాలి




**గూడూరు, (రాజధాని వార్తలు):** ముస్లిం మహిళలను కించపరుస్తూ మాట్లాడిన బీహార్ ముఖ్యమంత్రి ముస్లిం మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్, యునైటెడ్ ఫోరమ్ జాతీయ అధ్యక్షులు డేగ రవి రాఘవేంద్ర డిమాండ్ చేశారు. గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో భారత రాజ్యాంగ పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. బీహార్‌లో సంవాద్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ వైద్యుల నియామక పత్రాలను అందించే క్రమంలో నుశ్రత్ పర్వీన్ అనే వైద్యురాలి హిజాబ్‌ను బలవంతంగా లాగడం దారుణ ఘటన అన్నారు. ఈ ఘటన యావత్ ప్రపంచం సిగ్గుతో తలదించుకునేలా చేసిందన్నారు. మైనారిటీ నాయకులు షఫీ మౌలానా మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం ఉన్న మన దేశంలో ఇటువంటి సంఘటనలు విషాదకరమన్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ గతంలోనూ ఇలాంటి పోరికి పనులు చేయడం హేయమైన చర్యలకు పాల్పడిన దాఖలాలు ఉన్నాయన్నారు. యునైటెడ్ ఫోరమ్ జాతీయ అధ్యక్షులు వేగూరు విజయ్ కుమార్, ఏపీ ప్రజా సంఘాల రాష్ట్ర అధ్యక్షులు ఎల్వీ. సుబ్బయ్య మాట్లాడుతూ ముస్లింల మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యవహరించిన బీహార్ సీఎం నితీష్ కుమార్ బేషరతుగా ముస్లిం సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పర్వతాల శ్రీనివాసులు, ఇన్సాఫ్ రాష్ట్ర నాయకులు షేక్ జమాలుల్లా మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను హరించే అవకాశం ఎవరికీ లేదన్నారు. తనకు జరిగిన అవమానానికి డాక్టర్ నుశ్రత్ పర్వీన్ మనస్థాపం చెంది స్వచ్ఛందంగా తన ప్రభుత్వ పోస్టుకు రాజీనామా చేశారని తెలిపారు. బీహార్ సీఎం నితీష్ కుమార్ బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. లేనిపక్షంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను కలుపుకుని దేశ వ్యాప్త నిరసనలకు వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్. ప్రభాకర్, ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ యునైటెడ్ ఫోరమ్ జాతీయ అధ్యక్షులు డేగ రవి రాఘవేంద్ర, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నాసిన భాస్కర్ గౌడ్, షేక్ జమాలుల్లా, ఎండి. జీలాని బాషా, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి శశి కుమార్, చిల్లకూరు మండల కార్యదర్శి గుండాల రమేష్, షఫీ మౌలానా, విజయ్ కుమార్, మహబూబ్ అలీఖాన్, షేక్ ఇబ్రహిం, ఎండి. ఇబ్రహీం, ఎల్వీ. సుబ్బయ్య, ఏఐవైఎఫ్ నాయకులు వై.సునీల్, ఖాసీం, ఏఐఎస్ఎఫ్ నాయకులు యస్వంత్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## జీ రామ్ జీ మహాత్ముని రెండో హత్య

మహాత్మాగాంధీని 1948, జనవరి 30న హత్య చేశారు. ఆ దురాగతానికి పాల్పడిన హంతకుడిని తన భావజాలమూ, ప్రచారమూ పురిగొల్పాయన్న ఆరోపణను రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ తీవ్రంగా తిరస్కరించింది. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ తమ కార్యకలాపాలపై విధించిన నిషేధం పూర్తిగా న్యాయ విరుద్ధమని సంఘ్ వాదించింది. ఆరెస్సెస్ వాదనను మాట వరసకు ఒప్పుకుందాం. అయితే 'సంఘ్'కు, దాని ఆశీస్సులతో ఆవిర్భవించిన భారతీయ జనతా పార్టీకి ఒక ప్రశ్నను సంధిద్దాం: అపూర్వ సామాజిక%-%ఆర్థిక కార్యక్రమం అయిన 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం' పేరు నుంచి మహాత్మాగాంధీని ఎందుకు తొలగించారు? జాతిపిత మహాత్మాగాంధీ పేరిట ప్రారంభించిన 'మహాత్మాగాంధీ నేషనల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ స్కీమ్' (ఎమ్‌జీఎన్‌ఆర్‌ఈజీఎస్) పార్లమెంటు చట్టం ఆధారంగా ఉనికిలోకి వచ్చింది. ఆ 'ఉపాధి హామీ' చట్టాన్ని, పథకాన్ని రద్దు చేసేందుకై ప్రభుత్వం ఒక బిల్లు (నెంబర్ 197/2025)ను ప్రవేశపెట్టింది (గురువారం నాడు లోక్‌సభలో ఈ బిల్లు ఆమోదం పొందింది). ఆ బిల్లులోని సెక్షన్ 37(1) ఇలా ఉన్నది: 'సెక్షన్ 10లో పేర్కొన్న విధంగా ప్రభుత్వం జారీ చేసే నోటిఫికేషన్ ప్రకారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం-2005 సమస్త నియమ నిబంధనలు, నోటిఫికేషన్లు, పథకాలు, ఉత్తర్వులు, మార్గదర్శక సూత్రాలు రద్దవుతాయి.' ఆ బిల్లు ఇంకా ఇలా పేర్కొంది: 'సెక్షన్ 8(1)కు అనుగుణంగా ప్రతి రాష్ట్ర ప్రభుత్వమూ ఒక ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి కుటుంబానికీ 125 రోజులపాటు వేతన ఆధార ఉపాధికి హామీనిచ్చే ఒక పథకాన్ని రూపొందించాలి, బిల్లు మొదటి షెడ్యూలులో నిర్దిష్టంగా పేర్కొన్న అంశాలను అనుసరించాలి. ఆ షెడ్యూలులోని మొదటి అంశం- చట్టంలోని సెక్షన్ 8 కింద అన్ని రాష్ట్రాలు నోటిఫై చేసే పథకం పేరు ఇలా ఉండి తీరాలి: "వికసిత్ భారత్- గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్): వీబీ- జీ రామ్ జీ స్కీమ్". చట్టం పేరు సంక్లిష్టంగా ఉన్నది. హిందీయేతర భాషల వారికి అర్థంకాని విధంగా కూడా ఉన్నది. అటువంటి భారత పౌరులను అవమానించడమో లేదా నిరాదరించడమో కాదా అది? ఏడాదికి 100 రోజుల పాటు ఉపాధి కల్పించే లక్ష్యంతో యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుపరిచిన ఉపాధి హామీ పథకం గ్రామీణ భారతంలో 12 కోట్ల కుటుంబాల మనుగడకు జీవనాడిగా వర్ధిల్లింది. ఏ రోజూ ఆకలి మంటలతో, రేపటి రోజుపై నిరాశా నిస్పృహలతో నిద్రకు ఉపక్రమించాల్సిన అగత్యాన్ని కోట్లాది కుటుంబాలకు ఆ ఉపాధి హామీ తొలగించింది. అది పేదలను ఉద్ధరించింది. నిరుపేదలను ఆదుకున్నది. ముఖ్యంగా క్రమబద్ధమైన ఆదాయం లేని మహిళలు, వృద్ధులకు ఆర్థిక భద్రత కల్పించింది. మహిళలకు ఆదాయాన్ని సమకూర్చడం ద్వారా వారికి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సమకూర్చింది. కుటుంబంలోనూ, సమాజంలోనూ వారికొక సాధికారత కల్పించింది. తమ అమ్మమ్మలు, నాన్నమ్మలు ఊహించలేని ఆర్థిక సాధికారత ఈ తరం గ్రామీణ మహిళలకు సమకూరడంలో ఉపాధి హామీ పథకం పాత్ర విస్మరించలేనిది. పేదలు, నిరుపేదలు కించిత్ నిశ్చింతగా బతికేలా చేసింది. మోదీ సర్కార్ సంకల్పించిన చట్టం కోట్లాది కుటుంబాలకు ఈ ఆర్థిక, సామాజిక ప్రయోజనాలను క్రూరంగా కాలరాసింది. యూపీఏ ప్రభుత్వ మొదటి బడ్జెట్ (2004-05) ప్రసంగంలో నేను ఇలా చెప్పాను: 'బడ్జెట్ సమస్త కేటాయింపుల మొదటి లబ్ధిదారులు పేదలే కావాలనేది మా అభిమతం. ఆ సంకల్పంతోనే జాతీయ ఉపాధి హామీ చట్టం అమలుకు చురుగ్గా చర్యలు చేపడుతున్నాం. పేద కుటుంబాలలో శారీరక శ్రమ చేయగల ప్రతి వ్యక్తికీ ఏడాదికి 100 రోజులపాటు తప్పనిసరిగా ఉపాధి కల్పించేందుకు హామీ పడడమే మా లక్ష్యం...' 'జీవనోపాధి భద్రతకు హామీ' అనేది ఆ చట్టం ఆత్మ. దాని ప్రధాన లక్షణాలు: ఉపాధి హామీ పథకం సార్వజనీనమైనది. డిమాండ్ ఆధారితమైనది. ఏడాది పొడుగునా అది అమలవుతూనే ఉంటుంది, ఉపాధి హామీ లబ్ధిదారుల వేతనాలు కేంద్ర ప్రభుత్వమే చెల్లిస్తుంది, ఈ పథకం అమలుకు అవసరమైన ఆర్థిక వనరులను కేంద్రం సమకూరుస్తుంది. పనులకు అవసరమైన సామగ్రి వ్యయంలో 25 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది, ఉపాధి కల్పనకు తిరస్కృతుడైన వ్యక్తి నిరుద్యోగ భృతికి అర్హుడు;బీ భవిష్యత్తులో మహిళా శ్రామికులకు మరింత ప్రయోజనకరంగా ఈ పథకాన్ని అమలు పరచడంపై ప్రభుత్వం దృష్టి పెడుతుంది. నరేంద్ర మోదీ ప్రభుత్వం సంకల్పించిన కొత్త చట్టమూ, పథకమూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రయోజనాలు అన్నిటినీ ధ్వంసం చేసింది. కొత్త చట్టం ప్రకారం, ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం తన అవసరాలకు అనుగుణంగా ఉపాధి హామీ పథకాన్ని రూపొందించుకోవాలి. దాని అమలుకు అయ్యే వ్యయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో భరిస్తాయి. కేంద్ర ప్రభుత్వం ప్రతి రాష్ట్రానికి నియమ నిబంధనల ప్రకారం నిధులు కేటాయిస్తుంది. అమలు వ్యయాలు కేంద్రం కేటాయింపుల కంటే అదనంగా ఉన్న పక్షంలో ఆ అదనపు ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరించి తీరాలి. ఏ ఏ ప్రాంతాలలో పథకం అమలవుతుందో కేంద్ర ప్రభుత్వమే నోటిఫై చేస్తుంది! ఇది డిమాండ్ ఆధారిత పథకాన్ని దొంగచాటుగా సరఫరా ఆధారిత పథకంగా మార్చి వేయడమే కాదూ? రాష్ట్ర ప్రభుత్వాలు ఏడాదికి 125 రోజుల చొప్పున గ్రామీణ పేదల కుటుంబాలకు ఉపాధి కల్పన చేయడమనేది ఒక భ్రమ మాత్రమే. అది అసంభవం. వ్యవసాయ పనులు- నాట్లు, కోతలు, నూర్పిళ్లు- ముమ్మరంగా ఉన్న రోజుల్లో ఈ కొత్త పథకం అమలును నిలిపివేస్తారు. ఈ సేద్య కార్యకలాపాలు ముమ్మరంగా ఉన్న దినాలను ముందుగా నోటిఫై చేస్తారు.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి రూ.25 వేలు సాయం

### - సాయం అందించిన గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు



**అమలాపురం, (రాజధాని వార్తలు):** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్‌కు శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్న వ్యక్తికి గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్, వైఎస్ ఆర్సిపి సీనియర్ నాయకులు కుంచే రమణారావు రూ.25000 ఆర్థిక సహాయం అందజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం పాలగుమ్మి పంచాయతీ పరిధిలోని ఖమ్మంపాడుకు చెందిన కాట్రు చిన్న రాంబాబు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదం కారణంగా రాంబాబు బ్రెయిన్‌కు శస్త్ర చికిత్స చేయగా ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రాంబాబును శుక్రవారం రమణారావు పరామర్శించి ఆర్థిక పరిస్థితులను తెలుసుకొని వైద్యం నిమిత్తం రూ. 25 వేలు బాధితుడు రాంబాబు భార్య దుర్గా ప్రమీలకు ఆర్థిక సహాయాన్ని అందచేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రాంబాబు ఆరోగ్యం పూర్తిగా మెరుగయ్యేవరకు నెలకు రూ.10 వేలు చొప్పున అందిస్తానని రమణారావు బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సాయం అందించిన రమణారావుకు చిన్న రాంబాబు అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాట్రు వసంత కుమార్, వైస్ ప్రెసిడెంట్, కాట్రు తాతాజీ, కాట్రు మధు, కొరుపోతు బాబులు, బండి సతీష్, కాట్రు కోటేశ్వరరావు, వైసిపి నాయకులు భీమనపల్లి సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్ సర్పంచ్, మాజీ సర్పంచ్ నక్కా సంపత్ కుమార్, సరెళ్ళ రామకృష్ణ, నేరేడుమిల్లి శ్రీనివాసరావు,పందిరి సుబ్బరాజు, నేలపూడి సుగంధ కుమార్, ఉపేందర్ రెడ్డి, గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పివి రావు వర్ధంతి సభను విజయవంతం చేయండి



**అల్లవరం, (రాజధాని వార్తలు):** మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత పివి రావు 19వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని నేతలు పిలుపునిచ్చారు. అల్లవరం మండలం బోడసకుర్రు కంసాల మామిడి సెంటర్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సమావేశంలో డిసెంబర్ 22న మధ్యాహ్నం రెండు గంటలకు అమలాపురం గడియార స్తంభం సెంటర్‌లో జరగనున్న స్వర్గీయ అన్న పివి రావు 19వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు జల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావు మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ వద్దని తుది శ్వాస వరకు పోరాటం చేసిన మహనీయుడు పివి రావు అని అన్నారు. రాజకీయ పార్టీలు అధికారంలోనికి రావడానికి ఏబిసిడి వర్గీకరణను తెరపైకి తీసుకు వచ్చి సామాజిక వర్గాలుగా విభజించి ఓట్లు దండుకోవడానికి వర్గీకరణను ప్రోత్సహించారని శ్రీనివాసరావు మండిపడ్డారు. అన్న పివి రావు బ్రతికి ఉంటే ఏబిసిడి వర్గీకరణ జరిగేదే కాదని అన్నారు. మాలల ఐక్యతకు అన్న పివి రావు చేసిన త్యాగాన్ని మరువలేమని ఆయన వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని ప్రతి ఒక్కరూ తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బొంతు హరికృష్ణ, సెక్రెటరీ ముత్తబత్తుల నరసింహామూర్తి, పల్లి వెంకటరమణ, ఉపాధ్యక్షులు బీర దుర్గాప్రసాద్, ట్రెజరర్ అంబటి శ్రీను, గౌరవ అధ్యక్షులు ముత్తాబత్తుల శ్రీమన్ రాజు, రొక్కాల నాగేశ్వరరావు, మోసగంటి దుర్గా రావు, విప్పర్తి రామకృష్ణ, నాగబత్తుల రామకృష్ణ, నాగవరపు శ్రీను, బొంతు వీర వెంకట సత్యనారా యణ, అంబేద్కర్ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వీఎస్‌యూలో ఆకట్టుకున్న "సాంస్కృతిక స్పృహ - రచనా శైలి" సదస్సు

### - దిగ్విజయంగా సాగుతున్న పీఎం-ఉషా 12 రోజుల ప్రత్యేక కోర్సు







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో, పీఎం-ఉషా సహకారంతో నిర్వహిస్తున్న "క్రియేటివ్ రైటింగ్ మరియు ప్రొఫెషనల్ కంటెంట్ డెవలప్‌మెంట్" 12 రోజుల ప్రత్యేక కోర్సు విజయవంతంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా శుక్రవారం (నాల్గవ రోజు) "సాంస్కృతిక స్పృహ మరియు శైలి" అనే ఇతివృత్తంపై నిర్వహించిన ప్రత్యేక విద్యా సదస్సులు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

స్థానికతకు పెద్దపీట:
ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా రాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. హనుమంతయ్య హాజరయ్యారు. సృజనాత్మక రచనల్లో సాంస్కృతిక ప్రామాణికత ఆవశ్యకతను ఆయన వివరించారు.
ఉదయం సెషన్: "సందర్భోచిత సంస్కృతి" అనే అంశంపై మాట్లాడుతూ, ఆంగ్ల రచనలు చేసేటప్పుడు స్థానిక ఆచార వ్యవహారాలను, మనోభావాలను ఎంత సున్నితంగా మరియు కచ్చితత్వంతో ప్రతిబింబించాలనే విషయాన్ని సోదాహరణంగా వివరించారు.
స్టైలిస్టిక్స్: అనంతరం జరిగిన సెషన్‌లో గద్యంలో లయ, అలంకారాలు మరియు రచయిత తనకంటూ ఒక ప్రత్యేకమైన శైలిని ఎలా ఏర్పరచుకోవాలో విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

ఆచరణాత్మక శిక్షణ:
మధ్యాహ్నం జరిగిన "అనువాదం & అనుసృజన" సెషన్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్థానిక భాషలోని పాఠ్యభాగాలను, వాటి సాంస్కృతిక సారాంశం చెడిపోకుండా ఆంగ్లంలోకి అనువదించే ప్రక్రియను ఆచరణాత్మకంగా చేసి చూపారు. అనంతరం "క్రాస్-కల్చరల్ రైటింగ్ సవాళ్లు" అనే అంశంపై చర్చా వేదిక నిర్వహించారు.

పర్యవేక్షణ:
ఈ కార్యక్రమాన్ని పీఎం-ఉషా కోఆర్డినేటర్ మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ, వీఎస్‌యూ ఆంగ్ల విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.ఎస్.ఎస్.భగవాన్ పర్యవేక్షించగా, కో-కోఆర్డినేటర్‌గా అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.ప్రభాకర్ వ్యవహరించారు. ఈ సదస్సులో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు, ఆంగ్ల విభాగపు గెస్ట్ ఫ్యాకల్టీ డాక్టర్ బి. శామ్యూల్ మార్క్, వి.భాగ్య జోత్స్న, టి.పాల్ ఆర్మ్‌స్ట్రాంగ్ మరియు విద్యార్థినీ విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## పశు వైద్యశాలలో పశువులు, గొర్రెల పెంపకదారులకు వ్యాధుల పట్ల అవగాహన

**దక్కిలి, (రాజధాని వార్తలు):** వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ వెంకటగిరి సబ్ డివిజన్ పరిధిలోని దక్కిలి మండలంలో దక్కిలి పశు వైద్యశాలలో పశువుల మరియు గొర్రెల పెంపకం దారులకు పశువుల మరియు గొర్రెల వ్యాధుల పట్ల అవగాహన మరియు శాస్త్రీయ పద్ధతులలో యాజమాన్యం గురించి శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ కింది విషయాలను రైతులకు అవగాహన కల్పిం చడం జరిగింది. గృహ వసతి, శాస్త్రీయ పోషణ, పశువులలో ఎద సమస్యలు, ఎదను గుర్తించడం, కృత్రిమ గర్భధారణ, వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలు, టీకాలు ఆవశ్యకత, వ్యాధుల బారిన పడిన పశువుల ప్రాథమిక చికిత్స, బాహ్య మరియు అంతర్గత పరాన్న జీవుల నిర్మూలన, మందలో పొట్టేలుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గొర్రెలు మరియు మేకల పెంపకంలోని శాస్త్రీయ మెలుకువలు మొదలగు వాటి మీద శిక్షణ ఇవ్వడం జరిగింది. అలాగే ప్రభుత్వం ద్వారా అందుతున్న కార్యక్రమాలు 17/01/2026 నుండి నట్టల నివారణ కార్యక్రమం మండలం పరిధిలోని అన్ని గ్రామాలలో దూడలు, గొర్రెలు, మేకలు మరియు పాడి పశువులకు ఉంటుంది. పెయ్యి దూడలు పుట్టుటకు లింగ నిర్ధారిత వీర్యం రాయితీపై ప్రస్తుతం అమలులో ఉంది. అలాగే అంటు వ్యాధుల నివారణకు టీకాల కార్యక్రమాలు, రాయితీపై ఇన్పుట్ సరఫరా, రాయితీతో జాతీయ livestock మిషన్, PMEGP కింద రుణాలు, జాతీయ ఉపాధి హామీ పథకం సమన్వయంతో బహు వార్షిక పశు గ్రాశాల సాగు, మునిగోకులం మొదలగునవి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు చైర్మన్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, గోను రాజ శేఖర్, అధ్యక్షులు, దక్కిలి మండల ప్రజా పరిషత్, గడ్డం సుధీర్ రెడ్డి, ఉపాధ్యక్షులు, దక్కిలి మండల ప్రజా పరిషత్, డా.ఎస్. కిషోర్ కుమార్, పశు వైద్యులు, దక్కిలి, డా.కె.రాధా లక్ష్మీ, పశు వైద్యులు, లింగసముద్రం మరియు దక్కిలి మండల పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వినతుల సత్వర పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** పీజీఆర్ఎస్ ద్వారా వచ్చిన వినతులు సత్వరం పరిష్కరించేందుకు తగిన కృషి చెయ్యనున్నట్టు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. సామర్లకోట మండలం, జి.మేడపాడు గ్రామంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో పీజీఆర్ఎస్ సమీక్షా సమావేశం శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి పెద్ద సంఖ్యలో దరఖాస్తులను ఎమ్మెల్యే స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందిన అన్ని దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిశీలించి తగిన పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో నియోజక వర్గ యువ నాయకులు నిమ్మకాయల రంగనాగ్, తెలుగు రైతు అధ్యక్షులు పాలకుర్తి శ్రీనుబాబు, గౌరవాధ్యక్షులు కుమారస్వామి, నూనె రామారావు, సామర్లకోట మండల అధ్యక్షుడు శ్రీరాములు, పెద్దాపురం మండల అధ్యక్షుడు మొయిళ్ళ కృష్ణమూర్తి, శ్రీకాంత్, సుధాకర్, పాలకుర్తి రవి, మండల రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి హిమమహేశ్వరి, కూటమి నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## డిజిటల్ న్యాయంపై విద్యార్థులకు పోటీలు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక పిఎం శ్రీ మున్సిపల్ హైస్కూల్ అయోధ్య రామపురంలో వినియోగదారుల ప్రయోజనం కోసం డిజిటల్ న్యాయం అనే అంశంపై వ్యాసరచన వక్తృత్వ పోటీలను శుక్రవారం నిర్వహించారు. ఇంగ్లీష్‌లో వక్తృత్వ పోటీల్లో స్థానిక పిఎం శ్రీ మున్సిపల్ హైస్కూల్ అయోధ్య రామపురంకి చెందిన విద్యార్థిని సిహెచ్ జయహాసిని ప్రథమ స్థానం సాధించగా, తెలుగులో వై ఏ ఎం హెచ్ స్కూల్‌కి చెందిన పి యశ్వంత్ ప్రథమ స్థానం సాధించారు. అదేవిధంగా వ్యాసరచనలో ఇంగ్లీష్‌లో సి హెచ్ గంగా శ్రీ మున్సిపల్ హైస్కూల్ అయోధ్య రామపురం విద్యార్థిని ప్రదమ స్థానంను తెలుగులో అదే స్కూల్‌కు చెందిన ఏ జ్ఞానీశ్వరి వ్యాసరచనలో ప్రథమ స్థానం సాధించి జిల్లా పోటీలకు అర్హత సాధించారని ఎంఇఓ. వై శివరామకృష్ణయ్య తెలిపారు. దీనికి న్యాయ నిర్ణేతలుగా సి హెచ్ రాజా వరహాలు, పి బ్రహ్మానందం, జి బేబీరాణిలు వ్యవహరించగా, హెడ్మాస్టర్ తోట కూర సాయిరామకృష్ణ పర్యవేక్షించారు. వీరు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని ఎంఇఓ తెలిపారు.

## పారిశుధ్య కార్మికులకు వెల్ఫేర్ స్కీమ్‌పై శిక్షణ




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట లయన్స్ క్లబ్ భవనంలో శుక్రవారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా వాష్ మరియు సాహస్ సంస్థల ఆద్వర్యంలో శానిటేషన్ వర్కర్స్ కోసం "సేఫ్టీ ఫస్ట్ ఎయిడ్ మరియు వెల్ఫేర్ స్కీమ్స్" పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రెండు రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమంలో సిబ్బంది ఫీల్డ్ స్థాయి సామర్థ్యాలను పెంచడం, ఉద్యోగంలో భద్రతను మెరుగుపరచడం, శానిటేషన్, వ్యర్థాల నిర్వహణలో ఉత్తమ పద్ధతులను బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యంగా కలిగినట్టు కమిషనర్ ఏ శ్రీవిద్య చెప్పారు. ఈ శిక్షణను ట్రైనర్ బి.రామారావు నిర్వహిస్తూ వర్కర్లకు భద్రతా ప్రమాణాలు, సరైన శానిటేషన్ విధానాలు, రోజువారీ విధులపై విపుల మైన, ప్రాయోగిక మార్గదర్శకతను అందించారు. వ్యక్తిగత రక్షణ పరికరాలు వాడకం, సంరక్షణ, వ్యర్థాల సురక్షిత నిర్వహణ, ఉద్యోగ సమయంలో ప్రమాదాలపై అవగాహన, వివిధ రకాల వ్యర్థాల వేరు చేయడం, సేకరణ, రవాణా, సక్రమంగా పారవేయడం వంటి విధానాలు, పని సమయ నిర్వహణ, సమర్థత పెంపు, సేవా నాణ్యత మెరుగుదలకు అవసరమైన నిత్య చర్యలు, వ్యక్తిగత పరిశుభ్రత, సురక్షితంగా బరువులు ఎత్తడం, ప్రథమ చికిత్స ప్రాథమికాలు, సంక్రమణలు మరియు రసాయనాల వల్ల కలిగే ప్రమాదాల నివారణ వంటి ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిస్ట్రిక్ట్ కెపాసిటీ బిల్డింగ్ కో ఆర్డినేటర్ సీతారామాంజనేయ రాజు, నోడల్ అధికారి రాజశేఖర్, శానిటేషన్ సెక్రెటరీస్ పాల్గొన్నారు.

# ప్రేక్షకుల మీద పడితే ఏం లాభం అమ్మడు?



కొత్త కథల్ని, కాన్సెప్ట్‌ల్ని ఆస్వాదించడంలో తెలుగు ఆడియన్స్ ఎంతో మారారు అనడానికి ఎన్నో విజయాల్ని చెప్పొచ్చు. ఒకప్పటిలా మూస సినిమాలు తీస్తే తెలుగు జనాలు చూడటం లేదన్నది వాస్తవం. నాలుగు పాటలు. .ఆరు ఫైట్లు పెట్టి బొమ్మ ఆడించేద్దామంటే జనాలు పబ్లిక్‌గానే ఇవేం సినిమాలని మైక్ ముందుకొచ్చి మరీ చీవాట్లు పెడుతున్నారు. కొత్త కథలు, మేకింగ్ వైపు తెలుగు ప్రేక్షకులు ఆకర్షితులవుతున్నారు. సినిమాను లోతుగా విశ్లేషించే స్థాయికి ఆడియన్స్ ఎదిగారు అన్నది కాదనలేని నిజం. తెలుగు ఆడియన్స్ ఇప్పుడు సినిమాల్లో స్టార్స్‌ని చూడటం లేదు. ఇమేజ్ అనే చట్రం దాటొచ్చి సినిమాను ఆస్వాదిస్తున్నారు. సినిమాలో కొత్తగా ఏముందో చూస్తున్నారు. రివ్యూలు, పబ్లిక్ టాక్‌లు చూసి జనాలు థియేటర్ కి వస్తున్నారు. కేరళ, తమిళ కాన్సెప్ట్‌లకు తెలుగు ఆడియన్స్ ఎంతగానో కనెక్ట్ అవుతున్నారు. వాటిలో పెద్ద పెద్ద స్టార్స్ లేకపోయినా కథా బలమున్న చిత్రంగా ప్రోత్సహిస్తున్నారు. ఇది చాలదా? తెలుగు ఆడియన్స్ ఎంతగా మారారు? అనడానికి. అంతెందుకు 15 ఏళ్ల క్రితం రిలీజ్ అయిన అవతార్ గురించి అప్పుడంత గొప్పగా తెలుగులో మాట్లాడుకోలేదు. కానీ ఇప్పుడు అదే అవతార్ గురించి ఎంతో గొప్పగా మాట్లాడుతున్నారు. 15 ఏళ్ల తర్వాత ప్రేక్షకుల... జనరేషన్ మధ్య వచ్చిన వ్యత్యాసమది. అవతార్ 3 గురించి కొంతమంది పాజిటివ్‌గా మాట్లాడుతుంటే. మరికొంత మంది నెగిటివ్‌గా మాట్లాడుతున్నారు. ఓపెన్ గా ఎవరి అభిప్రాయాన్ని వారు పంచుకున్నారు.

ఇదంతా ప్రేక్షకుల్లో వచ్చిన గొప్ప అవేర్ నెస్‌గా చెప్పొచ్చు. కానీ ఈ విషయంలో ప్రేక్షకుల్ని అంచనా వేయడంలో మాలీవుడ్ నటి అనుపమా పరమేశ్వరన్ మాత్రం బొక్క బోర్లా పడింది. ఆ మధ్య అమ్మడు నటించిన లేడీ ఓరియేంటెడ్ చిత్రం పరదా రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. అనుపమ నటించిన తొలి ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్ ఇది. ఈ సినిమా అంచనాలు అందుకోలేకపోయింది. ఈ ఫ్లాప్ విషయంలో అనుపమ వాదన ఎంతో భిన్నంగా ఉంది. కమర్షియల్ సినిమాలకు ఉన్న ప్రాధాన్యత కాన్సెప్ట్ సినిమా లకు ప్రేక్షకులు ఇవ్వడం లేదని వ్యాఖ్యా నించింది. ఇమేజ్ ఆధారంగా తెలుగులో సినిమాలు ఆడుతున్నాయని అభిప్రాయ పడింది. కానీ అవన్నీ పదేళ్ల క్రితం నాటి వ్యాఖ్యలు అన్నది గమనించలేకపోయింది. పరదా సినిమాకు రివ్యూలు గానీ, పబ్లిక్ టాక్ పాజిటివ్‌గా రాలేదు. సగటు ప్రేక్షకుడి నుంచి పెదవి విరుపే కనిపించింది. మరి దీన్ని సినిమా వైఫల్యమంటారా? ప్రేక్షకుల వైఫల్యమంటారా!

# ఆర్జీవీ మారిన మనిషి అనుకోవచ్చా?



రామ్ గోపాల్ వర్మ నా ఇష్టం పుస్తకం, రామూయిజం – యూట్యూబ్ వీడియోల ప్రభావం అభిమానులపై అంతా ఇంతా కాదు. ఆయనలా తార్కికంగా ఆలోచించే వేరొకరు లేరని అంగీకరించాల్సిందే. ఒక సమస్యను ఇంతగా విశ్లేషణాత్మక ధోరణితో చూసేవాళ్లు వేరొకరు లేరు. క్రైమ్‌ని, దాని చుట్టూ ఉండే పరిస్థితులను అతడు గొప్పగా విశ్లేషించగలడు. ఫిలాసఫీ, సైకాలజీ వంటి సబ్జెక్టులను ఆర్జీవీ ఎంతగా ఔపోషణ పట్టాడో కూడా అతడి మాటలను బట్టి అర్థం చేసుకునేవాళ్లకు అర్థం చేసుకున్నంత. కానీ అతడు అనవసరంగా కొన్ని వివాదాలతో అంటకాగడం, బహిరంగంగా చిలిపి వేషాలు వేయడం లేదా మహిళలను టీజ్ చేయడం వంటి వేషాలతో కొంత అసహ్యకరమైన ఇమేజ్‌ని సంపాదించుకున్నాడు. ముఖ్యంగా రాజకీయ పార్టీలను కెలకడం, దుష్ట నాయకులతో గొడవలు పెట్టుకోవడం వంటివి కూడా ఇమేజ్‌కి డ్యామేజ్ తెచ్చాయి. అదంతా గతం అనుకుంటే వర్తమానంలో ఆర్జీవీ మారిన మనిషి... దీనిని నమ్ముతారో లేదో కానీ, ఆయన కూడా ఒక రొటీన్ మనిషిలా మారాడు. అతడు కూడా గుంపులో గోవిందంలా పద్ధతిగా ప్రవర్తిస్తున్నాడు. ఇంతకుముందులా డొంకతిరుగుడు సమాధానాలు చెప్పడం లేదు. అనవసరంగా కన్ఫ్యూజ్ చేయడం మానుకున్నాడు. ముక్కుసూటిగా ఉన్నది ఉన్నట్టు మాట్లాడటం.. చాలా తెలివిగా ట్రిక్కీగా సమాధానాలివ్వడం చేస్తున్నాడు. వీటన్నిటినీ మించి తన శత్రువులను కూడా మిత్రులను చేసుకోవాలనే ఆలోచన చేస్తున్నాడు. ఇందులో భాగంగానే ఇంతకుముందు మెగాస్టార్ చిరంజీవిని క్షమాపణ కోరడం, గతాన్ని తలచుకుని ఆవేదన చెందడం, చరణ్ చికిరి చికిరిని ప్రశంసించడం, వారణాసి టీజర్‌పై పొగడ్తలు.. ఇవన్నీ ఆర్జీవీలో మార్పును సూచిస్తున్నాయని విశ్లేషిస్తున్నారు. ఇటీవల శత్రువులను కూడా మిత్రులను చేసుకోవాలనే ఆలోచన చేస్తున్నాడా ఆర్జీవీ ఐబొమ్మ రవి అంశాన్ని కూడా ఎంతో తార్కికంగా విశ్లేషించి ఆశ్చర్యపరిచిన ఆర్జీవీ.. ఇప్పుడు మారిన మనిషి అనుకోవాలా? రణ్ వీర్ సింగ్– ఆదిత్యాధర్‌ల దురంధర్ చిత్రాన్ని కూడా ఆర్జీవీ ప్రశంసించాడు.


భారతీయ సినిమా ఒక పెద్ద ముందడుగు! అని కీర్తించాడు. చిత్ర దర్శకుడు ఆదిత్యాధర్ పనితనాన్ని కూడా ఆర్జీవీ పొగిడేసారు. ఇక వర్మ అంతటివాడే పొగిడేయడంతో ఆదిత్యాధర్ తన ఆనందాన్ని, అభిమానాన్ని దాచుకోలేకపోయారు. తన అభిమాన దర్శకుడు ఆర్జీవీ సినిమాల ప్రభావం తనపై ఎలా ఉందో కూడా ఆయన వెల్లడించారు. ఆర్జీవీ ఒకప్పుడు అనుసరించిన విధానానికి ఇటీవలి కాలంలో ప్రవర్తనకు పోలిక చూస్తే, అతడు మారిన జెంటిల్మన్ లా కనిపిస్తున్నాడు.. గత ప్రవర్తనకు ఇప్పటి తీరుకు అసలు పొంతన అన్నదే లేకుండా ఉంది. ఇప్పుడు ఆయన పక్కా జెంటిల్మన్‌గా మారుతున్నాడు. మునుముందు ఇది మరింత పరివర్తనగా మారితే, మళ్లీ ఆయన నుంచి మునుపటిలా మోడ్రన్ డే కల్ట్ క్లాసిక్స్‌ని కూడా ఆశించవచ్చు.


# పాజిటివ్ టాక్ కానీ కలెక్షన్స్ నిల్.. మరి ఓటీటీ సంగతేంటి?



కొన్ని సినిమాలు థియేటర్లలో నెగిటివ్ టాక్ తెచ్చుకున్నా .. కలెక్షన్ల పరంగా నిర్మాతలకు లాభాలు తెచ్చి పెడతాయి. అయితే మరికొన్ని చిత్రాలు మాత్రం పాజిటివ్ టాక్ వచ్చినా సరే.. సరైన కలెక్షన్లు లేక నిర్మాతలు ఇబ్బందులు పడుతూ ఉంటారు. అలాంటి చిత్రాలు ఓటీటీలోకి వస్తే అందులో కొన్ని మంచి సక్సెస్ సాధిస్తే.. మరికొన్ని ఆడియన్స్‌ను మెప్పించలేక రేటింగ్‌లో కూడా వెనకబడిపోతూ ఉంటాయి. ఇదిలా ఉండగా తాజాగా ఒక సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చి థియేటర్లలో పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. కానీ కలెక్షన్లు మాత్రం పెద్దగా రాలేదు.. అయితే అలాంటి సినిమా ఇప్పుడు ఓటీటీ స్ట్రీమింగ్‌కి సిద్ధమవుతోంది. మరి ఆ చిత్రం ఏంటో ఓటీటీలోకి వస్తే దాని పరిస్థితి ఏంటో ఇప్పుడు చూద్దాం.. అదేదో కాదు ఓ వీరాభిమాని కథతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆంధ్ర కింగ్ తాలూకా. కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర, ప్రముఖ యంగ్ హీరో రామ్, భాగ్యశ్రీ బోర్సే కథానాయకగా వచ్చిన చిత్రం ఇది. ఇటీవల థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి రావడానికి సిద్ధమవుతోంది. ప్రముఖ ఓటీటీ ఫ్లాట్ ఫారం నెట్ ఫ్లిక్స్ వేదికగా క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 25వ తేదీ నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారిక ప్రకటన విడుదల చేసింది. తెలుగు, తమిళ్, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో ఈ సినిమా స్ట్రీమింగ్ కానున్నట్లు తెలిపింది. మహేష్ బాబు పి దర్శకత్వం వహించిన ఈ సినిమా థియేటర్లలో పాజిటివ్ టాకీ తెచ్చుకుంది. కానీ కలెక్షన్లు మాత్రం పెద్దగా రాలేదు. మరి ఓటీటీలోకి క్రిస్మస్ సందర్భంగా రాబోతున్న ఈ సినిమాకి ఓటీటీ ప్రియులు ఎలాంటి విజయాన్ని అందిస్తారో చూడాలి. ఇక ఆంధ్ర కింగ్ తాలూకా సినిమా స్టోరీ విషయానికి వస్తే.. "ఇందులో ఒక అగ్ర కథానాయకుడు సూర్య (ఉపేంద్ర) తన వందవ సినిమా చేస్తుంటాడు. అభిమానులు ఆయనను ఆంధ్రా కింగ్‌గా ఆరాధిస్తుంటారు. అయితే ఈ సినిమా ముందుకు కదలాలి అంటే మూడు కోట్లు అవసరం అవుతాయి. ఎంతో మందిని సూర్య సహాయం కోరతాడు. కానీ ఫలితం లభించదు. చివరికి తాను ఉంటున్న ఇల్లు, కార్లను కూడా అమ్మేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇలా ఈ సంఘర్షణ జరుగుతుండగానే.. ఆయన అకౌంట్‌లోకి మూడు కోట్లు జమవుతయి. ఆ డబ్బు తనకు వీరాభిమాని అయిన సాగర్ అకౌంట్ నుంచి జమ అయినట్లు తేలుతుంది. ఇకపోతే డబ్బులు సంపాదించే క్రమంలో ఎన్నో ఇబ్బందులు పడుతున్న తనకు పరిచయం కూడా లేని ఆ అభిమాని డబ్బులు వేయడంతో ఆశ్చర్యానికి గురైన సూర్య.. ఎలాగైనా అభిమానిని కలవాలని బయలుదేరుతాడు. ఈ క్రమంలోనే తూర్పుగోదావరి జిల్లా ఓ లంక గ్రామానికి చెందిన సాగర్ గురించి సూర్యకు ఎలాంటి విషయాలు తెలిసాయి. ఆ తర్వాత సాగర్ మహాలక్ష్మి ప్రేమలో ఎలా పడతారు? అసలు ఆమె ఎవరు? తదితర విషయాలు తెలియాలి అంటే సినిమా చూడాల్సిందే.

# గ్లామర్ ట్రీట్‌తో కట్టిపడేస్తున్న జూనియర్ అనుష్క





జూనియర్ అనుష్కగా తనకంటూ ఒక ప్రత్యేకమైన పేరును దక్కించుకుంది ప్రముఖ యంగ్ బ్యూటీ ఆషికా రంగనాథ్. గతంలో నాగార్జున హీరోగా నటించిన నా సామిరంగా అనే సినిమాలో తన అద్భుతమైన నటనతో తెలుగు సినీ ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమెకి పెద్దగా అవకాశాలు తలుపు తట్టలేదు. కానీ అనుష్క శెట్టికి దగ్గర పోలికలు ఉండడంతో జూనియర్ అనుష్క అనే పేరును మాత్రం సంపాదించుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇకపోతే ఇతర హీరోయిన్లతో పోల్చుకుంటే ఆషికా రంగనాథ్ సోషల్ మీడియాలో కాస్త తక్కువగానే యాక్టివ్‌గా ఉంటుంది. కానీ ఈ మధ్యకాలంలో ఈమె కూడా ఇప్పుడు తన ఉనికిని చాటుకోవడానికి గ్లామర్ ఫోటోలతో సందడి చేస్తోంది అని చెప్పవచ్చు. ఇదిలా ఉండగా మరొకవైపు ఈమె రవితేజ హీరోగా నటిస్తున్న 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అనే సినిమాలో హీరోయిన్గా నటిస్తోంది. అంతేకాదు ఇందులో ఈమె 'బెల్లా బెల్లా' అనే పాటలో అద్భుతమైన రెస్పాన్స్ ఇచ్చి ఆడియన్స్‌ను మెప్పించింది. దీనికి తోడు డిసెంబర్ 19న ఈ సినిమా నుండి టీజర్ విడుదలవగా ఇందులో రవితేజ స్నేహితురాలిగా ఆషికా నటించింది. అలాగే ఆయన భార్య పాత్రలో డింపుల్ హయతి మరోసారి సందడి చేసిందని చెప్పవచ్చు . ఇదిలా ఉండగా తాజాగా ఇన్స్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫోటోలు షేర్ చేసింది. అందులో బికినీను తలపించేలా డ్రెస్ ధరించడంతో హెూమ్లీ అమ్మాయి అనే పదానికి బ్రేక్ చెప్పింది అని చెప్పవచ్చు. మొత్తానికి అయితే రెడ్ కలర్ బికినీను తలపించే డ్రెస్ వేసుకొని తన అందాలతో అందరిని ఆశ్చర్యపరిచింది ఆషికా రంగనాథ్. ప్రస్తుతం ఈమె షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. కర్ణాటకలోని తుమకూరు ప్రాంతానికి చెందిన ఈమె.. చిన్నతనం నుండే సినిమాలపై ఎక్కువ ఆసక్తి పెంచుకుంది. అయితే చదువును మాత్రం అశ్రద్ధ చేయలేదు. బాగా చదువుకొని మంచి ఉద్యోగం చేయాలని కలలు కన్న ఈమె.. ఎప్పుడూ క్లాసులో ఫస్ట్ ఉండేదట. అలా ఇంటర్ వరకు తమ ఊర్లోనే చదువుకున్న ఈమె.. డిగ్రీ కోసం తొలిసారి బెంగళూరు వెళ్ళింది. అక్కడ జ్యోతి నివాస్ కాలేజీలో చేరిన తర్వాతే ఆమె జీవితం మలుపు తిరిగిందట. తనుకు డాన్స్ అంటే చాలా ఇష్టం. చదువుకుంటూనే ప్రత్యేక కోర్సులు కూడా చేసిందట. ఇక క్లాసులు అయిపోగానే మ్యూజిక్ పెట్టుకుని గంటల తరబడి డాన్స్ చేసేదాన్ని అని గతంలో ఒక ఇంటర్వ్యూలో తెలిపింది. డిగ్రీ చదువుతున్నప్పుడే తన అక్క అనూష రంగనాథ్‌కి కన్నడ సీరియల్స్‌లో నటించే అవకాశం లభించిందట. దాంతో తన అక్కను చూశాక తనకు కూడా కెమెరా ముందు నటించాలనిపించిందట. ఇక అప్పుడే కాలేజీలో క్లీన్ అండ్ క్లియర్ ఫ్రెష్ ఫేస్ పోటీలు జరగగా.. అందులో పాల్గొని రన్నరప్ టైటిల్‌ను దక్కించుకుంది. ఆ పోటీలకు సంబంధించిన ఫోటోలు పేపర్లో రావడంతో ఆ ఫోటోలు చూసిన కన్నడ దర్శకుడు 2016లో క్రేజీ బాయ్ అనే సినిమాలో అవకాశం ఇవ్వడంతో అలా సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిందట ఈ ముద్దుగుమ్మ. తెలుగులో అమీగోస్ అనే చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించింది.

# సాగునీటి కాలువల మరమ్మత్తుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించండి

**- అధికారులు, రైతులతో సమన్వయం చేసుకొని పంట పొలాలకు నీళ్లు చేర్చడంలో సాగునీటి సంఘాల పాత్ర కీలకం - ఆయకట్టు పరిధిలోని చివరి ఎకరాకు సాగునీరు చేరాలంటే కాలువలు బాగుండాలి - రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం వెచ్చిస్తున్న ప్రతి రూపాయి సద్వినియోగం కావాలి - నిధుల వినియోగంలో పారదర్శకత పాటించండి - సాగునీటి సంఘ అధ్యక్షులతో సమీక్ష సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** వ్యవసాయానికి నీరే ప్రాణాధారమని ఆయకట్టు పరిధిలోని చివరి ఎకరాకు నీళ్లు చేరాలంటే సాగునీటి కాలువలు బాగుండాలన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. నెల్లూరు నగరం మాగుంట లేఔట్‌లోని ఆమె నివాసంలో నియోజకవర్గ పరిధిలోని సాగునీటి సంఘ అధ్యక్షులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. రానున్న రబీ సందర్భంగా సాగునీటి కాలువల నిర్వహణపై ఆమె సాగునీటి సంఘ డైరెక్టర్లు మరియు అధ్యక్షులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ పంట పొలాలకు నీళ్లు చేర్చడంలో అధికారులు మరియు రైతులకు మధ్య సాగునీటి సంఘ అధ్యక్షులే వారధులన్నారు. కనిగిరి రిజర్వాయర్ పరిధిలోని సదరన్ ఛానల్, ఈస్ట్రన్ ఛానల్, కొత్త వవ్వేరు ఛానల్, పైడేరు ఎస్కేప్ ఛానల్, యలమంచిపాడు చానల్స్‌కు సంబంధించి ఎక్కడెక్కడ గండ్లు పడ్డాయో, ఎక్కడెక్కడ పూడిక పేరుకు పోయిందో గుర్తించి మరమత్తులు చేయించాలని ఆదేశించారు. కాలువల్లో గుర్రపుడెక్క తొలగింపు, పూడికతీత మరియు కాలువ గట్లు పటిష్టం చేయడంపై ప్రధానంగా దృష్టి పెట్టాలని కోరారు. సాగునీటి కాలువల మరమ్మత్తుల పనులలో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని సూచించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం వెచ్చిస్తున్న ప్రతి రూపాయి సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిధుల వినియోగంలో పారదర్శకత ఉంటేనే ప్రజల్లో మనపై నమ్మకం పెరుగుతుందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో పెన్నా డెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, ఇరిగేషన్ అధికారులు, సాగునీటి సంఘ చైర్మన్లు మరియు డైరెక్టర్లు పాల్గొన్నారు.

# చదువుతోపాటు ఆట పాటలలోనూ రాణించాలి

**- జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వరరావు - అట్టహాసంగా ప్రారంభమైన నారాయణ స్పోర్ట్స్ మీట్**







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలలోనూ రాణించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక నారాయణ మెడికల్ కళాశాల గ్రౌండ్స్‌లో నారాయణ ప్రీమియర్ లీగ్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వరరావుతో పాటు డిఎస్డివో పాండురంగారావు తదితరులు హాజరయ్యారు. క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జెసి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని రంగాల్లో ప్రామిణ్యత అవసరమన్నారు. ముఖ్యంగా క్రీడాపోటీలలో కూడా రాణించాలన్నారు. తాను చదువుకునే రోజుల్లో ఇటువంటి క్రీడా పోటీల్లో పాల్గొన్నానని, మానసిక శారీరక దృఢత్వం కోసం క్రీడా పోటీలు చాలా అవసరం అన్నారు అలాగే విద్యార్థులు మంచి చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. డిఎస్‌డిఓ పాండురంగారావు మాట్లాడుతూ విద్యార్థులకు ఇటువంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని అందుకు నారాయణ విద్యాసంస్థలు మంచి ప్రోత్సాహాన్ని అందిస్తున్నాయని తెలిపారు. స్కూల్స్ ఏజీఎం శ్రీధర్ మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి సూచనల మేరకు ప్రతి ఏడాది విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. లీగ్ పోటీలతో విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడతాయన్నారు. ఆర్ఐ ఆదిశేషయ్య స్కూల్స్ ప్రిన్సిపాల్సు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.




# శాంతి మార్గం - ప్రేమతత్వమే క్రీస్తు సందేశం

## - మంత్రి నారాయణ సతీమణి రమాదేవి









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** క్రీస్తు సూచించిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ ప్రేమ నిండిన మనసుతో జీవించాలని మంత్రి పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి పిలుపునిచ్చారు. గోమతీ నగర్‌లోని మంత్రి నారాయణ క్యాంపు కార్యాలయంలో ప్రీ క్రిస్మస్ సంబరాలను మంత్రి సతీమణి రమాదేవి అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా పొదలకూరు చర్చి సిబ్బంది చేసిన పరివర్తన నాటక ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆసక్తిభరితంగా సాగాయి. శాంతా క్లాక్ తాత వేషధారణ చిన్నారులను ఆకట్టుకుంది. అద్భుతమైన ప్రదర్శన చేసి అందరినీ అబ్బురపరిచిన చిన్నారులను పొంగూరు రమాదేవి అభినందించారు. ఈ సందర్భంగా క్రైస్తవ మతపెద్దలు క్రిస్మస్ ప్రాముఖ్యతను వివరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కాండిల్స్ వెలుగులో కేక్ కట్ చేసిన రమాదేవి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. 2026 క్రిస్టియన్ క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. అనంతరం క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ కానుకలు అందజేశారు. అనంతరం రమాదేవి ప్రసంగిస్తూ క్రిస్మస్ అంటే మానవాళికి శాంతి, కరుణ పంచే దేవుడు భూమిమీదకు వచ్చిన రోజు అని తెలిపారు. నీతో పాటు నీ పొరుగు వారిని ప్రేమించమనేది క్రీస్తు బోధనగా ఆమె పేర్కొన్నారు. తన అత్తయ్య కూడా ఇరుగు చల్లన, పొరుగు చల్లన అని పూజలు చేసేవారనీ, తనకూ అలాగే అలవాటు చేసారని గుర్తు చేశారు. క్రీస్తు సూచించిన శాంతి మార్గంలో ప్రేమతత్వంతో పయనిద్దామని పిలుపునిచ్చారు. ఈ క్రిస్మస్ అందరి జీవితాల్లో అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు నింపాలని ప్రార్థిస్తున్నానన్నారు. ఈ ప్రిక్రిస్మస్ వేడుకల్లో డాక్టర్ మల్లి దొరసాని, ఐఆర్ఎస్ అధికారి ఉషాకిరణ్,క్రిస్టియన్ మత పెద్ద డేవిడ్ దయాసాగర్‌లు తమ సందేశాన్ని ఇచ్చారు.

# గూడూరు పట్టణంలోని తిలక్ నగర్‌లో అగ్నిప్రమాదం





**గూడూరు, (రాజధాని వార్తలు):** తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని తిలక్ నగర్‌లో నివాసం ఉంటున్న చెంగల్ రాయలు అనే వ్యక్తి ఇంటిలో కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించి ఇల్లు మొత్తం దగ్ధం అయింది. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో బాధిత కుటుంబం రోడ్డున పడింది.

# కంభంపాటిని పరామర్శించిన వెంపటి మాధవనాయుడు



**వెంకటగిరి, (రాజధాని వార్తలు):** మాజీ రాజ్యసభ సభ్యులు కంభంపాటి రామ్మోహన్‌రావును టీడీపీ జాతీయ ఉపాధ్యక్షురాలు వెంపటి మాధవనాయుడు శుక్రవారం రాత్రి పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో కంభంపాటి రామ్మోహన్‌రావు తల్లి మృతి చెం దడంతో గన్నవరంలోని ఆయన నివాసానికి వెళ్లిన మాధవనాయుడు, కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్న ఆయన ఈ కష్టకాలంలో భగవంతుడు కంభంపాటి కుటుంబానికి మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్లైండ్స్ సపోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పరుచూరి పెంచల నర్సయ్యనాయుడు, లింగసముద్రం సొసైటీ అధ్యక్షుడు రంగినేని రాజానాయుడు, పెరిమిడి మాజీ సర్పంచ్ నల్లబోతుల మురళి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డే







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** తిక్కన హాలులో ఎంప్లాయిస్ గ్రీవెన్స్ డే ను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 64 మంది ఉద్యోగస్తులు వారి వారి సమస్యలకు సంబంధించిన అర్జీలను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మరియు జాయింట్ కలెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్‌లకు అందజేశారు. ప్రతి ఉద్యోగస్తునితో కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డి.ఆర్.ఓ వారితో ప్రత్యేకంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సంబంధిత దరఖాస్తులను ఆయా శాఖ అధికారులకు అందజేసి సత్వరమే పరిష్కరించవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగస్తులు కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇన్చార్జి మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన రూప్ కుమార్ యాదవ్





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరపాలక సంస్థ ఇంచార్జ్ మేయర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో కమిషనర్‌తో పాటు అన్ని విభాగాల అధికారులతో శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్ ఆదాయం పెంచేందుకు ప్రతి ఒక్క అధికారి మనస్ఫూర్తిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ విభాగాలు వారికి సంబంధించిన ఆదాయ మార్గాలలో మరింత ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకొని కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచేందుకు దోహదపడాలని సూచించారు. ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాలలో దుబారా ఖర్చులు తగ్గించి, కార్పొరేషన్ వనరులు వృధా కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కమిషనర్ వై.ఓ నందన్ మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ విభాగంలో ఎల్.ఆర్.ఎస్, బి.పి.ఎస్ పరకాల అమలు ద్వారా రాబడిని పెంచేందుకు విశేషంగా కృషి చేస్తున్నామని వివరించారు. మొండి బకాయి లకు సంబంధించిన ఆస్తిపన్నులు, తాగునీటి కుళాయి పన్నులు, ఖాళీ స్థలం పన్నులను వసూలు చేసేందుకు లోక్ అదాలత్ ద్వారా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచేందుకు అవసరమైన అన్ని చర్యలను పటిష్టంగా అమలు చేస్తున్నామని కమిషనర్ తెలియజేశారు. ఈ సమావేశంలో సిటీ ప్లానర్ హిమబిందు, సెక్రటరీ శ్రీలక్ష్మి, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, టి.పి.ఆర్.ఓ వాసు బాబు, మేనేజర్ రాజేశ్వరి, ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ లు శేషగిరిరావు, రహంతు జానీ, అనిల్ కుమార్, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని కొండాయ పాలెం గేట్ మిలిటరీ కాలనీ విలియం బూత్ కోర్ చర్చి నందు శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజనల్ కమాండర్ బడుగు జోసఫ్ ఇచ్చేసి ప్రత్యేక ప్రార్థనలు సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నపిల్లల నాటికలు క్రీస్తు పుట్టుక నాటిక నిర్వహించారు. ఈ సందర్భంగా జోసఫ్ మాట్లాడుతూ క్రీస్తు బోధనలు సర్వ మాన వాళికి ఆచరణీయమని మానవ జీవితంలో ప్రతి ఒక్కరు ఐక్యత ప్రేమ దయతో నిజాయితీగా జీవించడమే క్రీస్తు బోధనలు సారాంశము అని తెలిపారు.


క్రిస్మస్ పండుగ ప్రేమ కరుణ త్యాగం మానవ సేవకు ప్రతీక అని అన్నారు ఏసుక్రీస్తు బోధించిన శాంతి సోదరభావం సేవాభావం సమాజంలో ఐక్యతను పెంపొందించేం దుకు దోహదపడతాయని తెలిపారు. అన్ని మతాలు వర్గాల మధ్య పరస్పర గౌరవం నెలకొనాలనే ఉద్దేశంతో రాబోయే క్రిస్మస్ పండుగ ప్రజలందరూ ఆరోగ్యం ఆనందం శాంతి తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ శామ్యూల్ డాని. సంఘ కాపరి మేక తోటి దాస్, కమిటీ మెంబర్లు




సి. హెచ్. దేవదాసు. ఓ కిషోర్. విజయబాబు వినీత్. యెహోశవ. విజయనంద్. కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# విక్రమ సింహపురి వర్సిటీలో 'డ్రోన్ టెక్నాలజీ' జాతీయ వర్క్‌షాప్ ముగింపు






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలోని కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో గత వారం రోజులుగా జరుగుతున్న "నేషనల్ వర్క్‌షాప్ ఆన్ డ్రోన్ టెక్నాలజీ" శుక్రవారం ఘనంగా ముగిసింది. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం పీఎం ఉష ఆర్థిక సహకారంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**నూతన సాంకేతికతపై పట్టు సాధించాలి: వీసీ అల్లం శ్రీనివాసరావు**

ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు డ్రోన్ టెక్నాలజీ వంటి అత్యాధునిక సాంకేతికతపై పట్టు సాధించాలని పిలుపునిచ్చారు.

పరిశోధనలు, వ్యవసాయం, రక్షణ రంగాల్లో డ్రోన్ల వినియోగం పెరిగిందని, ఇలాంటి వర్క్‌షాప్‌లు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్య అతిథులు మరియు వక్తలు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఛాన్సలర్ ఆచార్య రాజారామిరెడ్డి గౌరవ అతిథిగా పాల్గొని తన అనుభవా లను విద్యార్థులతో పంచుకున్నారు. విశిష్ట అతిథిగా రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, మరో అతిథిగా అసోసియేట్ ప్రొఫెసర్ డా.ఎం. నరేష్ బాబు, Department of CS&E, IIITDM Kurnool పాల్గొని ప్రసంగించారు. డ్రోన్ టెక్నాలజీలో వస్తున్న విప్లవాత్మక మార్పులను వారు వివరించారు.

కార్యక్రమ విశేషాలు:

నిర్వహణ: కంప్యూటర్ సైన్స్ విభాగం, విక్రమ సింహపురి వర్సిటీ.

సహకారం: ప్రధాన్ మంత్రి ఉచ్ఛతర శిక్షా అభియాన్.

ముఖ్య ఉద్దేశ్యం: విద్యార్థులకు డ్రోన్ తయారీ, ఆపరేటింగ్ మరియు అప్లికేషన్లపై ప్రాక్టికల్ అవగాహన కల్పించడం. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్టర్ డాక్టర్ కే సునీత కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్ విజయ ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్‌గా వ్యవహరించిన ఆచార్య అందే ప్రసాద్ కోకో ఆర్డినేటర్‌గా డాక్టర్ ఎం.హుస్సేనయ్య, డాక్టర్ జి.విజయలక్ష్మి, డాక్టర్ యన్ ఓ.గోపాల్, డాక్టర్ ఎ.శివశంకర రెడ్డి మరియు విద్యార్థిని విద్యార్థులు పరిశోధన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయం

**- మానవ జీవితంలో ప్రతిఒక్కరూ ఐక్యత, ప్రేమ, దయతో నిజాయితీగా జీవించడమే క్రీస్తు బోధనల సారాంశం : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు– హైటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, కరుణ, త్యాగం, మానవ సేవకు ప్రతీక అని అన్నారు. యేసు క్రీస్తు బోధించిన శాంతి, సోదరభావం, సేవాభావం సమాజంలో ఐక్యతను పెంపొందించేందుకు దోహద పడుతాయని తెలిపారు. అన్ని మతాలు, వర్గాల మధ్య పరస్పర గౌరవం నెలకొనాలనే ఉద్దేశంతో ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తున్నట్లు తెలిపారు.రాబోయే క్రిస్మస్ పండుగ జిల్లా ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, శాంతి తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ ప్రత్యేకంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

**సహోదర లాలనం, సమాధానపాలనం యేసుక్రీస్తు జననం ప్రధాన సందేశాలు : బిషప్**

బిషప్ మోస్ట్ రెవ. పిల్లి ఆంథోని దాస్ మాట్లాడుతూ మహోన్నతుడు, మహనీయుడు ఒక మానవుడిగా జన్మించిన పర్వదినం క్రిస్మస్ అని, ప్రభువు యేసు గొప్పతనాన్ని వివరించారు. సహోదర లాలనం, సమాధానపాలనం బాల యేసు జననం ముఖ్య లక్ష్యాలని తెలిపారు. ఇతరులకు ఆనందాన్ని కలిగిస్తూ పరోపకారం చేయడం క్రీస్తుపై ఉన్న విశ్వాసం, నమ్మకానికి నిదర్శమని చెప్పారు. మనమంతా మతసామరస్యం, మత స్వేచ్ఛ కలిగి ఒకే కుటుంబంగా కలిసిమెలిసి జీవించాలన్నది క్రీస్తు బోధనల సారాంశం అని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై, ప్రభుత్వంపై యేసు ప్రభువు దీవెనలు వుండాలని, నిధులు, వనరులు సమకూరి రాష్ట్రం సుభిక్షంగా వుండాలని ఆయన ప్రభువును ప్రార్థించారు. తొలుత క్రిస్మస్ ట్రీని ఆవిష్కరించి కలెక్టర్, పాస్టర్లు ప్రీ క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు. అనంతరం క్రీస్తు జననం, ప్రాముఖ్యతపై ఆలపించిన పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. తదుపరి పలువురు పాస్టర్లు క్రీస్తు జనన విశేషాలను, క్రీస్తు బోధనలను తమ ప్రసంగాల్లో వివరించారు. కేక్ కట్ చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కొవ్వొత్తులు వెలిగించి క్రిస్మస్ సందేశాన్ని చాటి చెప్పారు. అనంతరం అతిథుల చేతులు మీదుగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్ల విజ్ఞప్తి మేరకు నెల్లూరు నగరంలో క్రిస్టియన్ కమ్యూనిటీ హాలు నిర్మాణం, స్మశాన వాటికల అభివృద్ధి, పాస్టర్ల గౌరవ వేతనం మంజూరు మొదలైన అంశాలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఇప్పటి నుంచే ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ రఘు, వివిధ సంఘాల పాస్టర్లు దయాసాగర్, ఎలీషాకుమార్, సురేంద్రబాబు, శోభన్‌బాబు, బర్నబాస్, ఉదయ్ కుమార్, స్టీఫెన్, డేనియల్, హానోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలి : కలెక్టర్ హిమాన్షు శుక్లా




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కలెక్టరేట్లో జిల్లాస్థాయి పరిశ్రమలు, ఎగుమతులు ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు మంచి అవకాశాలు మెండుగా ఉన్నాయని, నిమ్మ, వేరుశనగ, పాలు, మాంసం జిల్లాలో అత్యధికంగా ఉత్పత్తి అవుతున్నాయని, వీటినుంచి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ఏర్పాటు చేసేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సిఐఐ భాగస్వామ్య సదస్సులో 14 మంది పారిశ్రామికవేత్తలు జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఒప్పందాలు కుదుర్చుకున్నారని, ఈ పరిశ్రమలన్నింటికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు సంసిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు.

పరిశ్రమల స్థాపనకు దరఖాస్తు చేసుకున్న వెంటనే భూ సేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నీటి వసతి, విద్యుత్ మొదలైన కనీస సౌకర్యాలను కల్పించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. అలాగే ఉద్యమ్ పోర్టల్ లో అన్ని యూనిట్లను నమోదు చేయాలని సూచించారు. యాక్షన్ ప్లాన్ ప్రకారం ఒక నెలలోపు అన్ని ఎంఎస్ఎమ్ఈలను ఉద్యమ్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే ఈపీఎఫ్ రిజిస్ట్రేషన్ కూడా తప్పనిసరిగా చేయించాలన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం గణపా చంద్రశేఖర్, ఏపీఐఐసీ జెడ్ ఎం శివకుమార్, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ అశోక్ కుమార్, ఖాదీ వికాస్ బోర్డు డిడి ప్రసన్నలక్ష్మి, ఆర్డీవోలు అనూష, పావని, వివిధ శాఖల అధికారులు పలు పరిశ్రమల నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఇన్చార్జి మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన రూప్ కుమార్ యాదవ్




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరపాలక సంస్థ ఇంచార్జ్ మేయర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో కమిషనర్‌తో పాటు అన్ని విభాగాల అధికారులతో శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్ ఆదాయం పెంచేందుకు ప్రతి ఒక్క అధికారి మనస్ఫూర్తిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ విభాగాలు వారికి సంబంధించిన ఆదాయ మార్గాలలో మరింత ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకొని కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచేందుకు దోహదపడాలని సూచించారు. ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాలలో దుబారా ఖర్చులు తగ్గించి, కార్పొరేషన్ వనరులు వృధా కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కమిషనర్ వై.ఓ నందన్ మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ విభాగంలో ఎల్.ఆర్.ఎస్, బి.పి.ఎస్ పరకాల అమలు ద్వారా రాబడిని పెంచేందుకు విశేషంగా కృషి చేస్తున్నామని వివరించారు. మొండి బకాయి లకు సంబంధించిన ఆస్తిపన్నులు, తాగునీటి కుళాయి పన్నులు, ఖాళీ స్థలం పన్నులను వసూలు చేసేందుకు లోక్ అదాలత్ ద్వారా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచేందుకు అవసరమైన అన్ని చర్యలను పటిష్టంగా అమలు చేస్తున్నామని కమిషనర్ తెలియజేశారు. ఈ సమావేశంలో సిటీ ప్లానర్ హిమబిందు, సెక్రటరీ శ్రీలక్ష్మి, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, టి.పి.ఆర్.ఓ వాసు బాబు, మేనేజర్ రాజేశ్వరి, ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ లు శేషగిరిరావు, రహంతు జానీ, అనిల్ కుమార్, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ టి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# ఎలక్ట్రిక్ స్కూటీ దగ్ధం

## - మొదట పొగలు వచ్చి ఆపై మంటల్లో కాలి బూడిదైన స్కూటీ



**అల్లవరం, (రాజధాని వార్తలు):** ఎలక్ట్రిక్ స్కూటీలలో సాంకేతిక లోపం కారణంగా మంటలు చెలరేగి కాలి బూడిద కావటం తరచూ ఎక్కడో ఒకచోట చూస్తూనే ఉన్నాం. ఎలక్ట్రిక్ స్కూటీలపై ప్రజలలో ఉన్న భయాందోళనలు ఎప్పటికప్పుడు మరింత ఆందోళన కలిగేలా తరచూ ఈవీ స్కూటీలో పొగలు రావడం వెంటనే మంటలలో చిక్కుకుని పూర్తిగా కాలి బూడిదవడం చూస్తూనే ఉన్నాం. ఇటువంటి సంఘటనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో చోటు చేసుకుంది. అల్లవరం మండలం బెండమూర్లంకకు చెందిన మోటమర్రి వెంకట మల్లికార్జున సుబ్బారావు శుక్రవారం తన ఎలక్ట్రిక్ స్కూటీపై పక్క గ్రామమైన కొమరగిరి పట్నం వెళ్లారు. స్టేట్ బ్యాంక్ సమీపంలోని దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్దకు వచ్చేసరికి స్కూటీ నుండి పొగలు రావటాన్ని వెంకట సుబ్బారావు గమనించారు. వెంటనే బండి ఆపి దిగిపోగా నిమిషాల వ్యవధిలోనే స్కూటీ నుండి మంటలు చెలరేగి స్కూటీ పూర్తిగా దగ్ధమయింది. మంటలలో స్కూటీ కాలిపోవడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. ఏడాది క్రితం తుషిబా కంపెనీకు చెందిన ఎలక్ట్రికల్ స్కూటీని సుబ్బారావు కొనుగోలు చేశారు. స్కూటీపై వెళుతుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగి కళ్ళ ముందే స్కూటీ దగ్ధం కావడంతో సుబ్బారావు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఇటువంటి సంఘటనలతో మరోసారి ఈవీ బైక్‌ల డొల్లతనం బయట పడినట్టయింది.

# కౌలు రైతు సంఘం నుంచి కార్మికుల ఉపాధి దూరం : ఎం. రాజశేఖర్





**కరప, (రాజధాని వార్తలు):** కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన ఉపాధి చట్టం కార్మికుల ఉపాధిని దూరం చేసి, గ్రామాల్లో కార్మికుల శక్తిని కోల్పోయేలా చేస్తుందని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.రాజశేఖర్ ఆరోపిం చారు. పెనుగుదురు, పాతర్లగడ్డ, గొర్రిపూడి గ్రామాల్లో ఉపాధి కూలీలతో మాట్లాడిన ఆయన, కేంద్ర ప్రభుత్వం చేసిన మార్పుల వల్ల రాష్ట్రంపై అదనపు భారం పడుతుందని తెలిపారు. గతంలో కేంద్ర వాటా 90 శాతం, రాష్ట్ర వాటా 10 శాతం ఉండగా, ఇప్పుడు 60:40కి మార్చారని, ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వకుండా అప్పులు మాత్రమే కేటాయించి ఈ భారాన్ని వేస్తున్నారని విమర్శించారు. ఈ మార్పు వల్ల పథకం అమలు కష్టతరం అవుతుందని రాజశేఖర్ ఆందోళన వ్యక్తం చేశారు. నూతన చట్టం ఉపాధి హామీకి మంగళం పాడి, చట్టాన్ని స్కీమ్‌గా మార్చి పేదల పని హక్కుపై దాడి చేస్తోందని ఆరోపించారు. టీడీపీ, జనసేన, బీజేపీలు ఈ చట్టంలో భాగస్వామ్యం చేసుకుని పేదవ్యతిరేక పార్టీలుగా చరిత్రలో నిలుస్తాయని హెచ్చరించారు.

ఈ చట్టానికి వ్యతిరేకంగా శనివారం కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నానికి కార్మికులు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, మధుర, చంద్రరావు, సత్యనారాయణ, ఎర్ర సత్తి రాజు, నాగేశ్వరరావు, సత్య తదితరులు పాల్గొన్నారు.

# హై రిస్క్ చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

## - 5109 చిన్నారులకు పోలియో చుక్కలు లక్ష్యం

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** హై రిస్క్ చిన్నారుల పట్ల పోలియో చుక్కలు వేయ డంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పెద్దాపురం మండలంలోని 27 కేంద్రాల్లో 5109 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యంగా ముందుకెళుతున్నట్టు ఎంపిడివో కెవి సూర్యనారాయణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఈనెల 21వ తేదీన నిర్వహించే మొదటి విడత పల్స్ పోలియో కార్యక్రమ పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిడిపివో జి ఉష, కాంద్రకోట పిహెచ్సి వైద్యాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయిదేళ్లలోపు వయసున్న చిన్నారులందరకు పోలియో చుక్కలు విధిగా వేసేలా చూడాలన్నారు. పి హెచ్ సి పరిధిలో ఉన్న 27 బూతుల్లో 2755 చిన్నారులుండగా వారిలో హై రిస్క్ చిన్నారులు 14 మంది ఉన్నట్టు చెప్పారు. అలాగే పులిమేరు పిహెచ్సిలో 17 పోలియో కేంద్రాలుండగా వాటి పరిధిలో 2354 చిన్నారుల్లో




23 మంది హై రిస్క్ చున్నారులున్నట్టు చెప్పారు. వీరందరి పట్ల సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కాగా కంద్రకోట పిహెచ్సి పరిధిలో 108 టీములు, పులిమేరు పిహెచ్సీ పరిధిలో 34 టీముల ద్వారా ఇంటింటా పోలియో కార్యక్రమం నిర్వహించను న్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా పల్స్ పోలియో పోస్టర్‌లను ఎంపిడివో ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో పోలియో సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పిఎం ప్రణామ్ కిసాన్ సంగోష్టి పథకంపై అవగాహన

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామ "పిఎం ప్రణామ్ కిసాన్ సంగోష్టి" అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి వి మురళీధర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ అడిష నల్ మేనేజర్ టి కిషోర్ బాబు విచ్చేసి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దీనిలో సేంద్రియ ఎరువుల వినియోగం, వేపానూనె ప్రాముఖ్యత, పిఎం ప్రణామ్ లబ్ది, రసాయన ఎరువుల వినియోగం తగ్గించడం, నేల ఆరోగ్య పరిరక్షణ, వ్యవసాయ పంటల అభివృద్ధి వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఇంకా ఎంఎఫ్ఎల్ కంపెనీ ఉత్పత్తులైన ఆర్గానిక్ మెన్యూర్, మొలాసిస్ ఆధారంతో తయారయ్యే పొటాషియం వంటి సేంద్రియ ఎరువుల ఉపయోగాన్ని వివరించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి నేలను రక్షించడమే దీని ప్రధాన ఉద్దేశం అన్నారు. కార్యక్రమంలో భాగంగా సేంద్రియ ఎరువుల తయారీ విధానంపై




ప్రత్యక్ష క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. అలాగే రైతులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్టిసి ఏడిఏ డి మాలకొండయ్య, డాక్టర్ ఎం జానకి, కాకినాడ ఏడిఏ కె దుర్గాలక్ష్మి, ఏలియాజర్, ఉప సర్పంచి గోలి శ్రీరాములు, జిమెడపాడు సొసైటీ అధ్యక్షులు పాలకుర్తి రవిబాబు, 110 మంది రైతులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan